18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 12 ఫిబ్రవరి 2025 | పేజీలు 12

## అహుడ లేఅవుట్ల అభివృద్ధికి
# వేగంగా అడుగులు..

**అనంతపురం, కోడూరు, ధర్మవరం లే అవుట్లపై సమీక్షించిన అహుడా చైర్మన్ టి సి వరుణ్, అహుడ వీసి జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ**

**ఆహ్లాద వాతావరణంలో మెరుగైన వసతులు కల్పించాలి.. చైర్మన్ టి సి వరుణ్, విసి, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ**



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా టీసీ వరుణ్ బాధ్యతలు తీసుకున్న వెంటనే కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చే విధంగా పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా అహుడ ఆధ్వర్యంలో ప్రజల సొంతి ంటి కలను సాకారం చేసేందుకు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన లేఔట్ల అభివృద్ధికి వేగంగా అడుగులు పడుతున్నాయి. మంగళవారం అనంతపురం అహుడ కార్యాలయంలో చైర్మన్ టీసీ వరుణ్ అధ్యక్షతన వివిధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అహుడ వైస్ చైర్పర్సన్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ అహుడ లేఅవుట్ల అభివృద్ధికి చేపట్టాల్సి న పలు కార్యక్రమాల

మిగతా 3లో



## పార్కింగ్ నిర్వహణపై
# అసిస్టెంట్ కలెక్టర్ ఆగ్రహం

- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పార్కింగ్ వ్యవహారం పై అసిస్టెంట్ కలెక్టర్ పర్యవేక్షణ
- కుంటి సాకులు చెప్పొద్దని అధికారులకు ఆదేశం
- ఆసుపత్రి నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడం పై ఆమె అసహనం
- మరమ్మతులకు గురైన 108 వాహనాలు ఆసుపత్రి ప్రాంగణంలో ఎందుకు ఉన్నాయని ప్రశ్న
- నోరేళ్లపెట్టిన అధికారులు

**ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పార్కింగ్ వ్యవహారం అస్తవ్యస్తంగా ఉండడంప అనంతపురం అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం ఆమె నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న వివిధ విభాగాలను పరిశీలించారు.**

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్

పార్కింగ్ వ్యవహారం కనీస అవగాహన లేకుండా ఉండడంపై ఆమె తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. ఏ ప్రశ్న వేసినా దానికి కుంటి సాకులు చెబుతున్నారని ఇలా అయితే పార్కింగ్ వ్యవహారం ఎప్పుడు తీరుతుందని ఆమె ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కనీస వసతులను కల్పించడంలో అధికార యంత్రాం గం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆమె ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి ఇస్తానుసారంగా నిర్వహణపై ఆమె అధికారులను ప్రశ్నించారు. ఆసుపత్రి చుట్టు పక్కల ఉన్న అనేక కబ్జాకు గురైన స్థలాల నేపథ్యంలో వాటిలో పార్కింగ్ ఏర్పాటు చేసేందుకు తలెత్తే అనేక ఇబ్బందుల గురించి అధికారులతో ఆమె చర్చించా రు. ఈ సందర్భంగా ఆసుపత్రి గేటు ముందు ఏర్పాటుచేసిన అనేక వ్యాపార సముదాయాల కు సంబంధించి వారు ఏర్పాటు చేసుకున్న విధానం ఏళ్ల తరబడి నుంచి ఎందుకు ఇక్కడే ఉన్నారు. దీనిపై సమగ్ర సర్వేను నిర్వహించి వారికి నోటీసులు అందజేసి అక్కడి నుంచి తొలగించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.

మిగతా 3లో



03

## పిల్లల సంరక్షణ
# ప్రతి ఒక్కరి బాధ్యత
### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి మేజర్ న్యూస్: పిల్లల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా మహిళాభివృద్ధి-సాధికారిక సంస్థ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి బాలల సంక్షేమం మరియు రక్షణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన




# రంగనాథ స్వామి ఆలయం అభివృద్ధికి కృషి..





గుత్తి, మేజర్ న్యూస్: మండలంలోని తొండపాడు గ్రామంలో వెలిసిన బొలికొండ రంగనాథ స్వామి, మాణిక్య రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నామని శ్రీ మాణిక్య రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ ధర్మకర్త మాకం శ్రీకాంత్, అధ్యక్షులు జివి.రామన్, కార్యదర్శి అశ్వర్థ రంగయ్య తెలిపారు. మాణిక్య రంగనాథ స్వామి కళ్యాణ మట్టపంలో శ్రీ మాణిక్య రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లా డుతూ భక్తుల సౌకర్యార్థం ఆలయం వేనుక చుట్టూ రూ.36 లక్షలతో షెడ్డు, స్నానపు గదులు, మరుగుదొడ్లను నిర్మించామన్నారు. అలయం అవరణ మంతా ప్రహరీ గోడ,నిర్మించి ఉత్తరం ద్వారం ప్రవేశంగా నిర్మించమన్నారు. స్వామి వారి పూజకు అలయం వేనుక పూలతోట, తులసివనం ఏర్పాటు చేశామన్నారు.రూ.1.90 కోట్ల వ్యయంతో కొండపై ఉన్న లక్ష్మమ్మ కొండకు వరకు సిసి రహదారి, శ్రీ బొలికొండ రంగనాథ స్వామి పుట్టు శిల కొండకు 840 మెటిక లు కుప్పం రాయితో ,నిర్మించమ న్నారు. ప్రహరీ నిర్మించామన్నారు. సత్రం ఆధునీకరణ, పెద్ద రేకుల షెడ్డు ఏర్పాటు చేశామన్నారు. కొండపైకి తాగునీటిని సరఫరా చేస్తున్నామన్నారు.. అలయం లోపల చూట్టు షెడ్డు ఎర్పాటు చేస్తున్నా మన్నారు. అభివృద్ధి పనులన్నీ ఆర్యవైశ్య భక్తుల సహకారంతో

మిగతా 2లో



## గర్భిణులకు అన్నదాన వితరణ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గర్భవతులు ప్రతి నెల క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించు కుని, తాజా ఆకుకూరలు, కూరగాయలు మిళితమైన ఆహారాన్ని భోజనం గా తీసుకుంటే ప్రసవం అనంతరం తల్లితో పాటు శిశువు సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉంటారని వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య పరీక్షల కోసం హాజరైన గర్భవతులకు వారి సహాయకులకు రాకెట్ల గ్రామానికి చెందిన ముత్తులూరి స్వరాజ్యలక్ష్మి, ముత్తులూరి పద్మ వాణి వారి తల్లిదండ్రులు దివంగత డాక్టర్ ముత్తులూరి ఓబన్న, డాక్టర్ ముత్తులూరి భారత లక్ష్మి జ్ఞాపకార్థం ఉచిత అన్నదాన వితరణ నిర్వహించారు. పెన్నహోబిలం దేవాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ ముత్తులూరు అశోక్ కుమార్, డాక్టర్ వెంకటేష్ నాయక్ గర్భవతులకు దగ్గరుండి భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దయ్యాల నాగరాజు, కె. రామిరెడ్డి, రామన్న, సి హెచ్ ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ ఎండి షఫీ, సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గజవాహనంపై రంగనాధుడు



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని తొండ పాడు గ్రామంలో వెలసిన శ్రీ బొలికొండ రంగనాధుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రంగనాధుడు గజ వాహనంపై దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా శ్రీదేవి, భూదేవి రంగనాధ స్వామి ఉత్సవ విగ్రహాలను అర్చకులు రవికుమార్, చేతన్ వర్మ, లిఖిల్ వర్మ, నవీన్ కుమార్ ప్రత్యేకంగా అలంకరించారు. తెల్లవారుజామున నుండి స్వామి వేదమంత్రాలు మహామంగళహరతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.**నేడు కళ్యాణం రథోత్సం :** నేడు తొండుపాడులో బొలికొండ రంగనాథ స్వామి అలయంలో నేడు వేకువజామున శ్రీదేవి భూదేవి సమేత రంగనాథ స్వామి కళ్యాణం సాయంత్రం మూడు గంటలకు రథోత్సవం ఉంటుందని దేవదాసు శాఖ అసిస్టెంట్ కమీషనర్ ఆదిశేష నాయుడు, ఈఓ రామాంజినేయులు, మాణిక్య రంగనాథ స్వామి అభివృద్ధి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆధికారులు అలయ పరిసరాలను పరిశీంచారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అదేశించారు. నేడు జరిగే స్వామి వారి వేడుకలు భక్తులు విచ్చేసి స్వామి కృప పాత్రులు కావలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అలయ చైర్మన్ రంగస్వామి రెడ్డి యాదవ్, చిన్న రెడ్డి యాదవ్, మద్దిలేటి, ఆలయ సిబ్బంది రామకృష్ణ, బాలు పాల్గొన్నారు.

## పెద్ద కౌకుంట్లలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రైతులు బోర్లు, పంట కాలువల కింద సాగు చేసిన వేరుశనగ పంటలో సూక్ష్మధాతు లోపాలు, చీడపీడల నివారణకు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాల మేరకు అవసరమైన చర్యలు చేపడితే అధిక దిగుబడి సాధ్యమని మండల వ్యవసాయ అధికారి శుభకర్ తెలిపారు. మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల సచివాలయం 2లో శనివారం మండల వ్యవసాయ అధికారి శుభకర్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు సాగుచేసిన వేరుశనగ పంట పొలాన్ని పరిశీలించారు. సూక్ష్మ దాతు లోపాలను, చీడపీడలను గమనించి సూక్ష్మదాతు లోపాలకు ఫార్ములా సిక్స్ ను పిచ్చికారి చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో 11 అంకెలు గల యూనిక్ ఐడి ఉన్న రైతుల మాత్రమే ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగి ఉంటారని గుర్తు చేశారు. ప్రభుత్వం నుంచి పొందే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంట నష్టపరిహారం, ఇన్సూరెన్స్, విత్తన రాయితీ పొందాలంటే ప్రతి రైతు ఏపీ ఎఫ్ ఆర్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. యూనిక్ ఐడి కోసం ప్రతి రైతు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డుకు లింక్ అయినా మొబైల్ తో స్థానిక రైతు సేవ కేంద్రాన్ని సంప్రదించాలని అవగాహన కల్పించారు. రైతు సేవా కేంద్రం సిబ్బంది వివరాలు నమోదు చేసుకుని 11 అంకెల యూనిక్ ఐడి మంజూరు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది ఆంజనేయులు, నీలిమ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సాయిఅఖిల్‌పై పోలీసులు చర్యలు తీసుకోవాలి

**తన పరువుకు భంగం కలిగిస్తున్నాడు..**

**సోషల్ మీడియాలో దుస్ప్రచార పోస్టులతో.. బ్లాక్ మెయిల్ చేస్తున్నాడు..**

**డీఎస్పీ రెడ్డి భారత్ గ్యాస్ ఏజెన్సీ అధినేత్రి రేవతి ఆవేదన**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా, చెన్నై కొత్తపల్లి మండలం, చిన్న మొగలాయి పల్లికి చెందిన నరాల సాయి అఖిల్ బాబు తన ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. తనను అప్రతిష్ట పాలు చేస్తున్నారని అనంతపురం డీఎస్పీ రెడ్డి గ్యాస్ ఏజెన్సీ అధినేత్రి రేవతి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నగరంలోని ఆర్టిసి బస్టాండ్ వద్ద ఉన్న గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. సాయి అఖిల్ బాబు.. తన వ్యాపారంలో భాగస్వామిగా ఉంటూ లక్షల రూపాయలు మోసం చేశాడని ఆరోపించారు. తాను అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నప్పుడు తమ ఏజెన్సీలో బ్లాక్ మార్కెటింగ్ చేస్తూ, 300 సిలిండర్లను నరాల సాయి అఖిల్ బాబు అమ్ముకున్నాడని వాపోయారు. తన సంస్థలోని సిబ్బందిని మొత్తం తొలగించి, అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేశారని పేర్కొన్నారు. నరాల సాయి అఖిల్ బాబు గ్యాస్ సిలిండర్లు అమ్ముకున్న కారణంగా.. తాను 14 లక్షలు కంపెనీకి చెల్లించానని తెలిపారు. లేకుంటే ఇప్పటికే డిఎస్పి రెడ్డి గ్యాస్ ఏజెన్సీ మూతపడేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై గతంలో పోలీసులకు ఫిర్యాదు చేశానని, పోలీసులు తనకు న్యాయం చేశారని చెప్పారు. కానీ మళ్ళీ ఇప్పుడు నరాల సాయి అఖిల్ బాబు తనను డబ్బు డిమాండ్ చేస్తూ.. తన ఫోటోలను ఇంస్టాగ్రా మ్ లో పోస్ట్ చేస్తున్నా రని ఆరోపించారు. తాను ఒంటరి మహిళననే కారణంతో నరాల సాయి అఖిల్ బాబు.. తనను టార్గెట్ చేసి వేధింపులకు గురి చేస్తున్నాడని వాపోయారు. తన పరువుకు భంగం కలిగిస్తున్న నరాల సాయి అఖిల్ బాబుపై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. నరాల సాయి అఖిల్ బాబును న్యాయ పరంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని రేవతి పేర్కొన్నారు.

## ఇంటి వద్ద కాన్పులు శ్రేయస్కరం కాదు.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలే సురక్షితం

**రాకెట్ల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రతి గర్భవతి ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పు చేయించుకోవాలని, ఇంటి వద్ద జరిగే ప్రసవాలు అంత శ్రేయస్కరం కాదని, ఆసుపత్రుల్లో చేయించుకునే కాన్పులు సురక్షితమని, దీంతో తల్లి, బిడ్డ ఇద్దరికీ పూర్తి రక్షణకు అవకాశం ఉంటుందని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ తెలిపారు. మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సమావేశంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, ఆరోగ్య విద్యా బోధకులు ఎస్. ఎండి షఫీ గర్భవతులకు వ్యక్తిగత పరిశుభ్రత, పోషక విలువలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. పోషక విలువలతో కూడిన భోజనం చేయాలని, రక్తహీనత రాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. బాల్య వివాహాలు వలన అనేక అనర్ధాలు చోటు చేసుకుంటాయని, ఈడొచ్చాకే పెళ్లిళ్లు చేయాలని సూచించారు. బాల్య వివాహాల వలన శారీరక మానసిక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని , దీంతో పుట్టబోయే పిల్లలపై అనారోగ్యకర ప్రభావం పడుతుందని వివరించారు. తల్లిదండ్రులు ఆడ, మగ ఇద్దరూ సమానమన్న భావన కలిగి ఉండాలని గుర్తు చేశారు. ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి బ్రూణ హత్యలకు పాల్పడితే గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం ప్రకారం శిక్షార్హమైన నేరమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు స్వర్ణలత, శేఖర్, ఎంఎల్‌హెచ్‌పి లు భవాని, భారతి, హబ్సిబా, హిమబిందు, నాగ సురేఖ, ఏఎన్ఎం, స్టాఫ్ నర్సులు, ఎల్ టి ఫార్మసీ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## అతివేగంతో అదుపుతప్పి కూలీల వాహనం బోల్తా

**ఆరు మందికి గాయాలు, ఒకరి పరిస్థితి విషమం**



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** కూలీలతో వెళుతున్న ఓ బొలెరో వాహనం అతివేగంతో అదుపుతప్పి ఓ మలుపు వద్ద బోల్తా పడిన ఘటన మంగళవారం హీరేహాళ్ మండల పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు అందించిన సమాచారం మేరకు కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఓ కూలీల వాహనం కర్ణాటకలోనే అశోక్ సిద్దాపురం గ్రామం నుండి కూలీల వాహనం బళ్లారి పట్టణం కు సమీపంలో కూలీలకు వెళుతుండగా మండలంలోని సోమలాపురం – హెూస గుడ్డం గ్రామాల మధ్య రైల్వే బ్రిడ్జి అనుకుని ఉన్న మలుపు వద్ద అతివేగంతో బొలెరో వాహనం బోల్తా పడింది. ఈ ఘటనలో 6 మంది గాయాలు కాగా, అందులో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ఓ గర్భిణీ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను 108 వాహనంలో బళ్లారి విమ్స్కు తరలించినట్లు పేర్కొన్నారు. ఘటన స్థలాన్ని ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి, ఏఎస్ఐ రామ్మోహన్ పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పోలీసుల నగేష్ పాల్గొన్నారు.

## రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి..

▸▸ మొదటి పేజీ తరువాయి

చేస్తున్నా మని చెప్పారు. ఆలయానికి వచ్చే ఆదాయానికి తమకు సంబంధం లేదని చెప్పారు.

**ఎమ్మెల్యే సూచనలతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం..**

గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సహకారం. టిడిపి గుత్తి ఇంచార్జి గుమ్మనూరు నారాయణ సూచనలతో అదనంగా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నా రు.కొండకు వెళ్లే దారి కి ముఖద్వారం నిర్మించేందుకు సంకల్పించామన్నారు .వీటితో పాటు భక్తుల సౌకర్యార్థం అదనంగా రెండు షెడ్లు ఎర్పాటు చేయమని గుమ్మనూరు నారాయణ తెలియజేశారు. వాటిని త్వరలో ఎర్పాటు చేస్తామన్నారు... అంతేకాకుండా నేడు జరిగే శ్రీదేవి భూదేవి రంగనాథ స్వామి ల కళ్యాణం రథోత్సం కు భక్తులు విచ్చేసి స్వామి వారి కృపకు పాత్రులు కావాల్సింది గా వారు కోరారు. కార్యక్రమంలో శ్రీ మాణిక్య రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కన్స్ట్రక్షన్ కార్యదర్శి రామరంగయ్య, సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి గోపుర కలశ స్థాపన

**- అధ్యక్షులు లింగం వెంకటేశులు**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర గల శ్రీ భూ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయం గోపురం కలిశ స్థాపన ఈ నెల 14వ తేదీ నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షులు లింగం వెంకటేశులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు లింగం వెంకటేశులు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ శుక్రవారం ఉదయం ఆరు గంటలకు హెూమములు హెూమములు ప్రారంభమవుతాయి అన్నారు. 9.45 నుండి 10.15 లోపు గోపుర కలిశ స్థాపన జరుగుతుందన్నారు. అనంతరం మహా మంగళ హారతి 12 గంటలకు ప్రసాద వినియోగం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భక్తాదులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

## పదవ తరగతి పరీక్షల్లో 570 మార్కులు వస్తే విద్యార్థులకు విమాన ప్రయాణం : ఎంఈఓ మల్లారెడ్డి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జనవరి నెల కు సంబంధించి పూర్తి అటెండెన్స్ ఉన్నటువంటి 41మంది విద్యార్థులకు ఎంఈఓ మల్లారెడ్డి సొంత ఖర్చుతో బహుమతులు ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఎంఈఓ మల్లారెడ్డి ప్రతినెల విద్యార్థులకు పూర్తి అటెండెన్స్ ఉంటే ఈ విధమైనటువంటి బహుమతులు ఇస్తున్నారన్నారు. అలాగే ఈ సంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 570 మార్కులకు పైగా వచ్చినటువంటి విద్యార్థులకు బెంగళూరు నుంచి హైదరాబాద్ వరకు ఉచితంగా విమానంలో తీసుకు వెళ్తానని విద్యార్థులకు చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమాలు చేస్తున్న ఎంఈఓకి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పార్కింగ్ నిర్వహణపై
# అసిస్టెంట్ కలెక్టర్ ఆగ్రహం

▸▸ మొదటి పేజీ తరువాయి

### 108 మరమ్మతు వాహనాలు ఇక్కడ ఎందుకు ఉన్నాయి ?

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో రోగులకు ఉపయోగపడే అంశాలను పక్కనపెట్టి కనీసం ఎలాంటి అవసరం లేని వాటిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేయడంపై ఆమె తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మరమ్మతులకు గురైన 108 వాహనాలు ఆసుపత్రి ప్రాంగణంలో ఎందుకు ఉన్నాయని ప్రశ్నించగా వాటిపై గతంలో నేటి దినపత్రిక సూర్య సమగ్ర కథనాన్ని ప్రచురించిన నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించే అధికారులు దాని గురించి కనీసం పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరించారు. దీంతో కేవలం తాము నివేదికలు అందించామని చెప్పుకొని సమస్యను తప్పించుకునే ప్రయత్నం చేశారు.

### మౌలిక వసతుల కల్పనలో ఎందుకింత నిర్లక్ష్యం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో రోగులతో పాటుగా వికలత్వం కలిగిన రోగులు కూడా వస్తుంటారు వారి కోసం ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించగా అధికారులు కనీసం సమాచారం కూడా అందించలేని దౌర్భాగ్య పరిస్థితిలో నెలకొన్నారు. కేవలం ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించడమే వారి లక్ష్యంగా వ్యవహరిస్తూ చేతులు దులుపుకున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో వారి కసం ఎలాంటి ఏర్పాట్లు చేశారంటే సమాధానం చెప్పలేక నోరేళ్లపెట్టారు. అదేవిధంగా ఆసుపత్రి ప్రాంగణంలో రోగులకు వారి సహాయకులకు



సిబ్బందికి టాయిలెట్లు ఎన్ని ఉన్నాయని ప్రశ్నించగా వారి కసం పెద్ద ఎత్తున సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేశామని వాటిలో ఎన్ని ఉన్నాయని అడిగితే చెప్పేందుకు తడబడ్డారు.

### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అన్ని సమస్యలే

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో అన్ని సమస్యలే ఎదురవుతున్నాయి. కనీసం ఆసుపత్రికి పూర్తిస్థాయిలో వసతులు కల్పించాల్సిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఇష్టానుసారంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వ్యవహారాన్ని నడుపుతున్న నేపథ్యంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణం మొత్తం సమస్యల వలయంతో కూడుకుంది. ఎటు చూసినా సమస్యలే ఎదురవుతున్నాయి. కనీసం ఒకటికి అదనంగా మరో ప్రత్యామ్నాయమైన దారిని చూపడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలో సమస్యలు ఎదురైతే వాటిని ఎదుర్కొనే పరిస్థితి ఏమాత్రం కనిపించడం లేదు. దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పార్కింగ్ వ్యవహారం అత్యంత దౌర్భాగ్యంగా దర్శనమిస్తోంది. అసిస్టెంట్ కలెక్టర్ కల్పించుకొని పెద్ద ఎత్తున చొరవ చూపి ప్రతిష్టాత్మకమైన మార్పులు తీసుకొస్తే తప్ప ఇక్కడ పరిస్థితి మార్పు అయ్యే విధానమే కనిపించడం లేదు.

## భర్త హత్య కేసులో భార్యతో కలిపి ముగ్గురిని అరెస్టు చేసిన అనంతపురం రూరల్ పోలీసులు

### అక్రమ సంబంధానికి అడ్డు తగులుతున్నాడనే కడతేర్చిన వైనం... ద్వి చక్ర వాహనం, 3 సెల్ ఫోన్లు స్వాధీనం

### అనంతపురం రూరల్ డీఎస్పీ ఆదేశాల మేరకు వివరాలు వెల్లడించిన అనంతపురం రూరల్ సి.ఐ



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అరెస్ట్ అయిన వారి వివరాలు ఇలా ఉన్నాయి : నవాజ్ బేగ్, 25 సం.., బంగారుపేట్, కోలార్, కర్నాటక రాష్ట్రం, గౌస్ పీర్ ఏ గౌస్, 25 సం.. కోలార్ టౌన్, కర్నాటక రాష్ట్రం, దేవరకొండ సౌభాగ్య, 36 సం., మల్కాపురం గ్రామం, ధర్మవరం మండలం

**హత్య కేసు నమోదు :** స్థానిక కియా మోటార్స్ ఎదురుగా ఉన్న చింత తోపులో ధర్మవరం మండలం మాల్కాపురం గ్రామానికి చెందిన దేవరకొండ కాశప్ప ఏ కాశిను హత్యకు గురయినట్లు ఈనెల 2 వ తేదీ అనంతపురం రూరల్ పోలీసులు గుర్తించారు. హతుడి భార్య దేవరకొండ సౌభాగ్య ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని సి.ఐఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించారు.

**అసలు విషయాలు ఇవిగో:** దేవరకొండ కాశప్ప ఏ కాశి మరియు భార్య సౌభాగ్యలు స్థానిక కక్కలపల్లి టమోటా మండిలో కూలీలతో మేస్త్రీ పని చేయించి తిరిగి గ్రామానికి వెళ్ళే వారు. కాశప్ప 2 నెలల క్రితం తన పొలం అమ్మగా వచ్చిన డబ్బు తీసుకొని చీరల వ్యాపారం చేయడానికి హైదారాబాద్ కు వెళ్ళి అక్కడనే ఉండిపోయాడు. అతని భార్య సౌభాగ్య రోజు వచ్చి పనులు చేయించి వెళ్ళేది. ఈ క్రమంలో 2 నెలల క్రితం కర్ణాటక రాష్ట్రం, కోలార్ కు చెందిన నవాజ్ బేగ్, గౌస్ పీర్ లు సౌభాగ్య దగ్గర పనికి చేరారు. సౌభాగ్య మరియు నవాజ్ బేగ్ ల మధ్య అక్రమ సంబంధం ఏర్పడి టమోటా మండిలో మొత్తం తెలిసిపోయింది. అక్రమ సంబంధం విషయం సౌభాగ్య భర్తకు కూడా తెలిసి గొడవపడి మీ ఇద్దరినీ చంపుతామని కూడా కాశప్ప హెచ్చరించాడు. అక్రమ సంబంధం విషయం తన భర్తకు కూడా తెలిసిపోయిందని ...ఈ క్రమంలో భర్త అడ్డు తొలగించుకుంటే ప్రియుడితో హాయిగా ఉండొచ్చని సౌభాగ్య భావించింది. నవాజ్ తో చర్చించించింది. గౌస్ తో కలిసి భర్తను హత్య చేయాలని కోరింది. ఈనేపథ్యంలో ఈనెల ఒకటో తేదీ స్థానిక కియా మోటార్స్ ఎదురుగా ఉన్న చింత తోపులోకి కాశప్పను నవాజు మరియు గౌస్ లు నమ్మించి తీసుకెళ్లారు. ఫుల్లుగా మద్యం తాగించేసి ఖాళీ బీరు బాటిల్ మరియు బండరాయితో బాది హత్య చేశారు. ఎవరికి అనుమానం కలగకూడదని సౌభాగ్య పోలీసులకు తన భర్తను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారని ఈనెల మూడో తేదీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కేసు చేదింపు పనిలో నిమగ్నమైన సీఐ ఎన్ శేఖర్ కు పక్కా సమాచారం అందింది. అనంతపురం రూరల్ డిఎస్పి టీ వెంకటేష్ ఆదేశాల మేరకు సీఐ ఎన్ శేఖర్, ఎస్ఐ కె రాంబాబుల ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక బృందంగా ఏర్పడి స్థానిక ఆర్డీటీ స్టేడియం వద్ద ఉన్న ఈ ముగ్గురు నిందితులని అరెస్టు చేశారు.

## గోవింద నామస్మరణంతో మార్మోగిన విప్రమలై

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం మండలం మల్లాపురం గ్రామపంచాయితీ పరిధిలో వెలిసిన శ్రీవిప్రమలై లక్ష్మీనవనరసింహస్వామి కళ్యాణోత్సవం మంగళవారం ఆశేష భక్తజనసందోహం మధ్య రమణీయంగా జరిగింది. శ్రీస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కళ్యాణోత్సవంలో పాల్గొన్న వేలాది మంది భక్తుల నోట ధ్వనించిన గోవిందనామస్మరణతో విప్రమలై కొండలు మార్మోగాయి. ఆలయ ప్రాంగణంలో నాగులకట్ట వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణవేదికపై లక్ష్మీసమేత నరసింహస్వామి ఉత్సవ విగ్రహాలను ప్రతిష్టించారు. అనంతరం ఆలయ గౌరవాధ్యక్షులు శ్రీరామూర్తి స్వామిజీ ఆధ్వర్యంలో శ్రీస్వామివారికి పంచామృతాభిషేకం ,పుష్పాలంకరణ, కుంకుమార్చన, తదితర విశేష పూజలు నిర్వహించారు. తదనంతరం 11.15 గంటలకు అభిజిత్ లగ్న శుభపుష్కరాంశంలో ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యస్వామి మరియు వేదపండితులైన హరిప్రసాద్, భరద్వాజ్ వేదమంత్రోచ్చారణల మధ్య స్వామి వారి కళ్యాణం కనులపండువగా జరిగింది. స్వామివారి కళ్యాణం అనంతరం ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఐదు పేద జంటలకు సామూహిక వివాహాలు జరిపించారు. అనంతరం మహామంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. అంతకు ముందు తెల్లవారుజామున 5 గంటలకు సుప్రభాత సేవ, నిత్యారాధన అనంతరం స్వామి మాలాధారులు బ్రహ్మోపదేశంతో సామూహిక మండల దీక్షా మాలను స్వీకరించారు. సాయంత్రం 5 గంటలకు సామూహిక మహిళా మాతలతో అష్టద్రవ్యములతో, అష్టలక్ష్మీ హోమాలు లఘు పూర్ణాహుతి గావించారు. కళ్యాణోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో భక్తులకు అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ కళారాధన బాలికలు ప్రదర్శించిన నృత్యరూపకం ఆకట్టుకుంది. కళ్యాణదుర్గం డీఎస్పీ





రవిబాబు, అర్బన్ సీఐ జయానాయక్, ఎస్ఐ బాలరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, బ్రహ్మరథోత్సవ నిర్వహణలో శాంతిభద్రతలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షుడు బీఎన్ తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు ధర్మన్న, కార్యదర్శి గురురాఘవేంద్ర ప్రసాద్ కోశాధికారులు సత్యనారాయణ, జీఎన్ నరసింహులు, అకౌంటెంట్, వెంకటేశులు, ప్రచార కార్యదర్శి కమాలక్షుడు, కమిటీ సభ్యులు గురునాథ్ రెడ్డి, రామిరెడ్డి, వెంకటరెడ్డి, తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నేడు బ్రహ్మరథోత్సవం:** శ్రీలక్ష్మీ నవనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు (బుధవారం) బ్రహ్మరథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీ గౌరవాఆధ్యక్షులు రామ్మూర్తి స్వామీజ్ తెలిపారు. ఉదయం 9.15గంటలకు మడుగుతేరు నిర్వహించిన అనంతరం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు బ్రహ్మరథోత్సవం నిర్వహిస్తున్నట్లు స్వామీజీ తెలిపారు.

## శ్రీ రంగనాథ స్వామి ఉత్సవాలు ప్రారంభం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో వెలిసిన శ్రీ రంగనాథ స్వామి ఉత్సవాలు మంగళవారం కార్యనిర్వహణ అధికారి, గ్రామ ప్రజలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వేద పండితుల చేత ఘనంగా నిర్వహించారు. స్వస్తిశ్రీ శాలివాహన శకము 1946 చంద్ర మానేన శ్రీ క్రోధి నామ సంవత్సరం మాఘ మాసం శుక్లపక్షం మంగళవారం పూజా కార్యక్రమం మొదలయ్యాయి పూజా కార్యక్రమాలు మంగళవారం ఉదయం 6గంటలకు వేద పండితుల ఆధ్వర్యంలో సుప్రభాత సేవ తదుపరి గణపతి పుణ్యా: నాంది, నవగ్రహారాధన, ధ్వజస్థంభ, అభిషేకం, మంగళహారతి నిర్వహించారు సాయంత్రం మూడు గంటలకు గణపతి నవగ్రహహోమం, శ్రీదేవి, శ్రీ భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారికి పూర్ణహుతి అనంతరం సాయంత్రం ఐదు గంటలకు అన్న సంతర్పణ, నిర్వహించారు. బుధవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు శ్రీదేవి, శ్రీ భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారి కళ్యాణోత్సవము నిర్వహిస్తారని కార్యనిర్వహణాధికారి, గ్రామ ప్రజలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పూజా కార్యక్రమాలలో గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కలు తీర్చుకున్నారు.

## అహుడ లేఅవుట్ల అభివృద్ధికి
# వేగంగా అడుగులు...

▸▸ మొదటి పేజీ తరువాయి

గురించి పబ్లిక్ హెల్త్, అహుడ ప్లానింగ్ అధికారులతో చర్చించారు. ముఖ్యంగా అనంతపురం, కోడూరు ధర్మవరం లే అవుట్ల అభివృద్ధి విషయం గురించి చైర్మన్ టి సి వరుణ్ పలు సూచనలు చేశారు. అత్యంత వేగంగా ఆహ్లాదకర వాతావరణంలో అత్యాధునిక వసతుల కల్పనతో లే అవుట్‌లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అహుడ లే అవుట్ లలో ఫ్లాట్లు కొన్న ప్రతి ఒక్కరికి భద్రతతో పాటు మెరుగైన వసతులు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.కార్యక్రమంలో కార్యదర్శి గౌరీ శంకర్రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుష్యంత్, ప్లానింగ్ ఆఫీసర్ ఎండి ఇషాక్, జూనియర్ ప్లానింగ్ ఆఫీసర్ హరీష్ చౌదరి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు రేవంత్ కుమార్ రెడ్డి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ఢీ.. మహిళకు గాయాలు..



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం నుండి అనంతపురం వెళ్తున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో మహిళ కు తీవ్రంగా గాయాలయ్యాయి. రాయదుర్గం మండలం 74 ఉడేగోళం గ్రామానికి చెందిన భార్యాభర్తలు పాలక్క, పాలయ్య మంగళవారం సాయంత్రం కూలి పని ముగించుకొని ఇంటికి వెళుతుండగా రాయదుర్గం వైపు నుండి అనంతపురంకు వెళుతున్న ఆర్టీసీ బస్సు మండల సమీపంలోని వైయస్సార్ సర్కిల్ వద్ద ఢీ కొట్టింది. దీంతో పాలక్క తలకు బలమైన గాయాలయ్యాయి. భర్త పాలయ్య చేతికి స్వల్ప గాయాల య్యాయి. గాయపడిన క్షతగాత్రులను స్థానికులు 108 అంబులెన్స్ లో రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## పిల్లల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

▸▸ మొదటి పేజీ తరువాయి

నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి.రత్న,జిల్లా మహిళాభివృద్ధి పిడి వరలక్ష్మిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో పిల్లల సంరక్షణ, బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.ముఖ్యమైన 12 డిపా ర్టెంట్ల కలయిక ఈ కమిటీ నందు ఉన్నదని,బాలల సంక్షేమం మరియు రక్షణ అందించడంలో ప్రతి డిపార్ట్మెంటు కార్యాచరణ తో పని చేయాలన్నారు. గ్రామ, మండల స్థాయిల్లో పిల్లల రక్షణ కమిటీలు ఏర్పాటు చేసి వారి సంక్షేమం కోసం తగు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి సమావేశం నిర్వహిం చాలని జెడ్పీ సీఈవోకు సూచించారు. గ్రామ స్థాయి కన్వీనర్‌గా ఎంఎస్‌కే వ్యవహరిస్తారని, 12 విభాగాల డేటాను ఎమ్మెస్కే తో సచివాలయం వారీగా సేకరించాలన్నారు. అనంతరం ఎస్పీ రత్న మాట్లాడు తూ.. మొదట పోక్సో కేసులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించాలని, బాల్య వివాహాల నిర్మూలనకు పోలీసు, రెవెన్యూ, ఐసిడిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. ఐసిడిఎస్ పిడి వరలక్ష్మి మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకం యొక్క ప్రాముఖ్యత కమిటీ యొక్క ప్రాధాన్యతను పిపిటి ద్వారా కమిటీ సభ్యులకు తెలియపరిచారు.

### ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించుటలో

## ఆర్ఎంపీలు,పీఎంపీలు తోడ్పడాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈ.బి.దేవి.



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** కళ్యాణ్ దుర్గం డివిజనల్ పరిధిలోని ఐదు మండలాల్లో ఉన్నటు వంటి ఆర్ఎంపీలు మరియు పిఎంపీ లకు వైద్య మరియు ఆరోగ్య శాఖ డివిజనల్ స్థాయిలో నిర్వహించిన సమావేశములో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి.దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎంపీలు మరియు పిఎంపీలు ప్రథమ చికిత్సలు మాత్రమే నిర్వహించాలని అలాకా కుండా పరిధి దాటి వైద్యం అందించి ప్రజలను అనారోగ్యానికి గురిచేస నట్లయితే ఆ యొక్క సెంటర్‌ను సీజ్ చేయడం జరుగుతుందని,అంతేకాక మరింత అనారోగ్యానికి గురి చేసినట్లయితే పోలీస్ కేసులను కూడా పెట్టడం జరుగుతుందని, అలాగే ప్రతి ఆర్.ఎం.పి, పిఎంపీలు తప్పని సరిగా ప్రథమచికిత్స అర్హత పత్రాలను కలిగి ఉండాలని, పేరు ముందు భాగంలో డాక్టర్ గా రాసుకోకూడదని, ప్రథమ చికిత్సలు అనంతరం తమ దగ్గరకు వచ్చినటువంటి వ్యక్తులను మెరుగైన వైద్యం కోసం ఉన్నత ప్రభుత్వాసు పత్రులకు పంపాలనిఅలాగే ఆరోగ్య సూత్రాలపై అవగాహన కలిగించాలని అంతిమంగా ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో ప్రభుత్వానికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ యుగంధర్, డెమో త్యాగరాజు,ఆరోగ్య బోధనా అధికారి గంగాధర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే శ్రావణికి కృతజ్ఞతలు



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజక వర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే బండా రు శ్రావణిశ్రీ కి శింగన మల నియోజకవర్గ ప్రజలు ముఖ్యంగా శింగనమల గ్రామస్తులు సంతోషాన్ని తెలియజేశారు. ముఖ్యంగా శింగనమల మండల కేంద్రానికి సిక్స్ వే నుంచి రహదారి బ్రిడ్జి నిర్మాణం లేకపోవడంతో అక్కడ హైవే రోడ్డు కాంట్రాక్టర్లతో చర్చించడంతో పాటు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ గారిని తీసుకువెళ్లి రోడ్డు వద్ద సమస్యను చూపించడం జరిగింది.అలాగే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హైవే అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది.అలాగే అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ ద్వారా ఢిల్లీలోని హైవే రహదారుల కమిషనర్ కు వినతి పత్రం అందించడం జరిగింది. దీంతోపాటు శింగనమల మండల కేంద్రంలో గ్రీవెన్స్ నిర్వహించి మండల రైతులు,ప్రజల సమస్యల పరిష్కారం చూపించడం జరిగింది.అదేవిధంగా బుక్కరాయసముద్రం మండలంలోని సమస్యలు పరిష్కారానికి నిన్నటి రోజున గ్రీవెన్స్ నిర్వహించడం సంతోషకరమని శింగనమల నియోజకవర్గం ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ బాలాజీ పీజీ కళాశాల ఎంబీఏలో ప్రాంగణ నియామకాలు.. 18 మంది ఎంపిక




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :**అనంతపురం రుద్రం పేట శ్రీ బాలాజీ ఎంబీఏ కళాశాలలో మంగళవారం డీమార్ట్, హైదరాబాద్ అనే బహుళ జాతీయ కంపెనీ ఆధ్వర్యంలో ప్రాంగణ నియమాకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.సుబ్బా రావు మాట్లాడుతూ.. డిమార్ట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ ప్రాంగణ నియమాకాలకు 250 మంది విద్యార్థులు హాజరు కాగా ఆన్లైన్, మౌఖిక, రాత పరీక్షల అనంతరం 18 మంది అభ్యర్థులు ఎంపిక కాబడ్డారని, వారిని హైదరాబాదు కేంద్రంగా సంస్థలో హెచ్ఆర్ మేనేజర్లు గా నియమి స్తారని వార్షిక వేతనం మూడు లక్షలు ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రాంగణ నియామకాలకు హాజరైన విద్యార్థులను ఉద్దేశించి కళాశాల చైర్మన్ డా. పల్లె కిషోర్ మాట్లాడుతూ.. నేటి కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలని, అన్ని రకాల నైపుణ్యాలు కలిగి ఉన్నప్పుడే సమాజంలో రాణించగలుగుతారని తెలియజేశారు. కార్యక్రమంలో సంస్థ హెచ్ఆర్ మేనేజర్ శ్రీనివాసన్, ప్రాంగణ నియమక అధికారి బాబా ఫక్రుద్దీన్,వహీదా,విభాగాధిపతి సునీల్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### గిట్టుబాటు ధరలు లేక

# రైతులు నష్టపోతున్నా..

## పరామర్శించే తీరిక లేదా ?

**- కూటమి ప్రభుత్వంపై వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శ**




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఆరుగాలం శ్రమించి పంటలు సాగు చేస్తే గిట్టుబాటు ధరలు అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నా, ఆ రైతులను కనీసం పరామర్శించి భరోస ఇవ్వలేని పరిస్థితిలో కూటమి ప్రభుత్వం, మంత్రులు ఉన్నారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. సోమవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి నాయకులు ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుని అధికారంలోకి వచ్చాక మాటలకే పరిమితం అవుతున్నారని విమర్శించారు. వైసీపీ హయాంలో 64 లక్షల మందికి పింఛన్లు అందిస్తే ఇప్పటికే ఈ ప్రభుత్వం 1.50 లక్షల పింఛన్లకు కోత పెట్టిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛన్ అందిస్తానని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. 9 నెలలు కూడా కాకుండానే ఏకంగా రూ.1.26 లక్షల కోట్లు అప్పు తెచ్చార న్నారు. ప్రతి మంగళవారం అప్పుల వారంగా మార్చిన ఘనత చంద్రబాబుదని విమర్శించారు. ఎన్నికలకు ముందు సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు.. అప్పులు సృష్టిస్తూ అన్ని వర్గాలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్భాటంగా మద్దతు ధర ప్రకటించినా క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి ప్రయోజనం కలగడం లేదన్నారు. పంట అంతా దళారుల పాలవుతోందన్నారు.అన్ని పంటల పరిస్థితి దారుణంగా ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవ డం లేదన్నారు. మరోవైపు భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయని.. హెచ్ఎల్సీ, హెచ్ఎ న్ఎస్ఎస్ పరిసర ప్రాంతాల్లో మాత్రమే నీళ్లు ఉన్నాయన్నారు. అసలు భూగర్భ జలాలే ఇంకిపోతున్న తరుణంలో 9 గంటల ఉచిత విద్యుత్ వద్దే వద్దు అని రైతులు మొర పెట్టుకుంటున్నారని తెలిపారు. ఫర్టిలైజర్స్, ఎరువుల దోపిడీ జరుగుతున్నా విజిలెన్స్, వ్యవసాయశాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. జిల్లా ఉన్నతాధికారులు గ్రామాల్లోకి వెళ్తే వాస్తవ పరిస్థితులు తెలుస్తాయన్నారు. క్షేత్రస్థాయిలో రైతాంగం పడుతున్న కష్టాలు ఎమ్మెల్యేల నుంచి ముఖ్యమంత్రి వరకు కన్పించడం లేదా? అని అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. ఎన్నిక ల్లో ఖర్చు చేశాం.. ఇప్పుడు సంపాదించుకుంటాం అనే రీతిలో ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా కళ్లు తెరవాలని సూచించారు.

### మందుబాబులనూ మోసం చేసిన చంద్రబాబు

అలవికాని హామీలతో అన్ని వర్గాలను మోసం చేసినట్టే మందుబాబును కూడా చంద్రబాబు మోసం చేశారని అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. రైతులు పండిచిన పంటకు గిట్టుబాటు ధర లేదు గానీ, మద్యం అమ్ముకునే వాళ్లకు మాత్రం కమీషన్లు పెంచుతున్నారని విమర్శించారు. ఇదే సమయంలో మద్యం ధరలను కూడా పెంచారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మద్యం వ్యాపారంలో మంత్రులు, ఎమ్మెల్యేల భాగస్వామ్యం ఉందన్నారు. అందుకే మార్జిన్ పెంచి దండుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రభుత్వానికి మద్యం ద్వారా ఏటా రూ.30 వేల కోట్ల ఆదాయం వస్తుందని.. 14 శాతం మార్జిన్ పెంచడం వెనుక ప్రభుత్వ అధినేత, వ్యాపారస్తులకు మధ్య అగ్రిమెంట్ జరిగిందన్నారు. మరోవైపు ఎక్కడ చూసినా బెల్ట్ షాపులు వెలుస్తున్నాయన్నారు. ఏపీలో మార్జిన్ పెంచి ముడుపులు తీసుకోవడంతో పాటు కర్ణాటక నుంచి మద్యం తెచ్చి బెల్ట్‌షాపులకు తరలించి అక్రమార్జనకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లెల వేణు, జేసీఎస్ జిల్లా కన్వీనర్ శివారెడ్డి పాల్గొన్నారు.






ప్రతిభ ఈ స్మార్ట్ పాఠశాల



ట్రెల్లీస్ పాఠశాల

### చర్యలులేని

# చట్టాలెందుకు..?

### విద్యా హక్కు చట్టానికి యథేచ్ఛగా తూట్లు పొడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు...

### పాఠశాలలో పుస్తకాలు విక్రయిస్తున్న ఆరు పాఠశాలల గదులను సీజ్ చేసిన డిప్యూటీ డిఇఓ

### 10 నెలలు గడుస్తున్నా.. చర్యలు తీసుకోని వైనం...

### ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందిస్తారా..?

**అనంతపురం, మేజర్ న్యూస్ ప్రతినిధి:** జిల్లా విద్యాశాఖ అధికారుల ఉదాసీనత... ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు అలుసుగా మారింది. తాము ఏమి చేసినా.. చర్యలు ఉండవన్న ధిక్కారస్వరం.. ఆయా సంస్థల యాజమాన్య ప్రతినిధుల్లో స్పష్టంగా వినిపిస్తోంది. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలకు కళ్లెం వేసే విధంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యా హక్కు చట్టాన్ని రూపొందించింది. అయితే ఏముంది గర్వ కారణం సమస్తం నిర్లక్ష్య పీడనంగా మరిన్ని వ్యవహారం. విద్యాహక్కు చట్టంలోని ఏ ఒక్క నిబంధనను కూడా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు పాటించడం లేదు. పైపెచ్చు పాఠశాలల్లోనే పుస్తకాలను, ఇతర స్టేషనరీని, చివరికి యూనిఫాములను కూడా విక్రయిస్తూ.. సంత మార్కెట్‌ను ఓపెన్ చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలు ఎండగడుతూ.. పత్రికల్లో కథనాలు వచ్చిన.. విద్యార్థి సంఘాలు ఆందోళనలో చేసిన అధికారులలో పెద్దగా చలనం ఉండడం లేదు. ఏదో మొక్కుబడిగా అప్పటికప్పుడు సమస్యను సద్దుమణిగించేందుకు నామమాత్రపు యాక్షన్ తీసుకున్నా.. ఆ తర్వాత చర్యలు మాత్రం శూన్యమే.

### పుస్తకాలు విక్రయిస్తున్న ఏడు పాఠశాలల గదులను సీజ్ చేసిన డిప్యూటీ డిఇఓ.. 10 నెలలు గడుస్తున్నా.. చర్యలు తీసుకోని విద్యాశాఖ అధికారులు..

2024-25 విద్యా సంవత్సరం ప్రారంభ దశలో జిల్లాలోని అనేక ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్య హక్కు చట్టానికి విరుద్ధంగా పుస్తకాలను విక్రయించారు. ఆ క్రమంలో అనంతపురం నగరంలోని భైరవ్ నగర్‌లో ఉన్న **ప్రతిభ ఈ స్మార్ట్, ఎస్కేయూ వద్దనున్న గ్లోబల్, అనంతలక్ష్మి ఇంటర్నేషనల్, సాయినగర్‌లోని కేశవరెడ్డి, కోర్ట్ రోడ్డు శ్రీ చైతన్య, జీసస్ నగర్‌లోని ట్రెల్లీస్ పాఠశాలల్లో** యదేచ్ఛగా పుస్తకాలు ఇతర స్టేషనరీ విక్రయి స్తుండడంతో విద్యార్థి సంఘాల ఆందోళన ల నేపథ్యంలో విద్యార్థి నాయకుల సమక్షంలోనే అనంతపురం డిప్యూటీ డిఇఓ శ్రీనివాసులు ఆయా విద్యాసంస్థల్లో నిలువ ఉంచిన పుస్తకాల గదులను సీజ్ చేశారు. మే మాసంలో విద్యాసంస్థల గదులను సీజ్ చేసి ఇప్పటికి పది నెలలు పూర్తి కావస్తోంది.

### కఠిన చర్యలు తీసుకోకపోవడంతో చెలరేగిపోతున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు..

విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడిచిన వ్యవహారాన్ని జిల్లా విద్యాశాఖ అధికారులు లైట్‌గా తీసుకొని, సీజ్ చేసిన తర్వాత చర్యలకు ఉపక్రమించక పోవడంతో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు చెలరేగిపోతున్నాయి. ఫలితంగా విద్యా హక్కు చట్టం ప్రకారం అవలంబించాల్సిన ఏ ఒక్క నిబంధన కూడా ఆయా విద్యాసంస్థలు అమలు చేయడం లేదు. పుస్తకాలు విక్రయిస్తూ.. రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన వెంటనే కఠిన చర్యలు తీసుకొని ఉంటే.. మిగిలిన నిబంధనలను ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు తూ.చ. తప్పకుండా పాటించి ఉండేవి. **గదులకు తాళం వేసాం.. చేతులు దులుపుకున్నాం..** అన్న చందంగా వ్యవహరించడంతో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలకు అడ్డుకట్ట పడకుండా పోతోంది. విద్యను వ్యాపారంగా మార్చిన ఆయా విద్యాసంస్థల తీరుతెన్నులను తూర్పారబట్టి.. నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవడమో.. లేక భారీ మొత్తంలో అపరాధ రుసుము విధించడమో.. పునరావృతమైతే గుర్తింపునే రద్దు చేయడమో.. వంటివి చేసి ఉంటే దారిలోకి వచ్చి ఉండేవేమో..? ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటారా.. 10 నెలల పుణ్యకాలాన్ని గడిపినట్టే గడిపేస్తారా..? ఇప్పటికైనా జిల్లావిద్యాశాఖ అధికారి స్పందించాలి.





## అభాగ్యుల ఆకలిని తీరుస్తున్న సత్యసాయి విదేశీ భక్తులు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి లోని ఎంతోమంది యాచకులు, ప్రయాణికులు, పనులు కొరకు వచ్చిన కార్మికులకు ప్రతిరోజు సత్య సాయి ప్రసాదం పేరుతో ప్రతిరోజు ఉదయం అల్పాహారం ను అందజేసి ఎంతోమంది అభాగ్యులకు ఆకలి తీరుస్తున్నారు. సత్య సాయి భక్తులుగా పుట్టపర్తికి వచ్చి ఇక్కడే స్థిరపడిన విదేశీ భక్తులు సుసాన్ మిల్లర్, డేనియల్ కోహేర్ లు సత్యసాయి సేవా, ఆయన నడుస్తున్న మార్గంలోనే నడవాలని ఇక్కడున్న మానవాళికి తన వంతు సాయం అందించాలని దృక్పథంతో సత్యసాయి భక్తులకు ఆసరా కావాలనే కోరికతో పుట్టపర్తి, యనమల పల్లి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సాయి టవర్ వద్ద సాయి ఆధ్వర్యంలో ఎంతోమంది వృద్ధులకు యాచకులకు ఇతర ప్రాంతం నుండి ఆసుపత్రికి వచ్చిన వారికి నారాయణ సేవ,అన్న ప్రసాదాలను అందజేస్తూ వారి ఆకలిని తీరుస్తున్నారు. బస్టాండ్లలో విద్యాగిరి వద్దా ఉంటూ పట్టణంలో తలదాచుకుంటున్న ఎంతోమంది అభాగ్యులకు ప్రతిరోజు తన నివాసంలో అల్పాహారం చేసుకుని దానిని ఆటోలో తీసుకువచ్చి దాదాపు వంద మందికి పైగా వడ్డించి వారి ఆకలిని తీర్చి వెళుతూ ఉంటారు. వీరి దాతృత్వానికి ఎంతోమంది సత్యసాయి భక్తులు పుర ప్రముఖులు, అబ్బుర పడుతున్నారు.

## రబీ వేరుశనగ సాగుపై రైతులకు అవగాహన



అనంతపురం రూరల్ మేజర్ : అనంత పురం రూరల్ మండలం కందుకూరు, జంగాలపల్లి గ్రామ సచివాలయాల పరిధిలో వ్యవసాయ శాఖ ఏవో శశికళ ఆధ్వర్యంలో పోలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఏవో జె. శశికళ మాట్లాడుతూ రబి సీజన్లో వేరుశనగ పంటను సాగు చేసిన రైతులు 60 రోజుల లోపు జిప్సం ను ఎకరాకు 200 కేజీలు వేసుకోవాలని, దీనివల్ల వేరుశనగ కాయ సైజు, నాణ్యత , నూనె శాతము పెరిగి మంచి దిగుబడులు వస్తాయని ఆమె తెలిపారు. రబీలో సాగు చేసిన పంటలకు, మైక్రో న్యూట్రియంట్స్ అనగా జింక్ సల్ఫేట్ 25కేజీలు ఒక హెక్టరుకు పైపాటిగా వేసుకోవాలన్నారు. పురుగుల నివారణ కొరకు ముందుగా ఒక లీటర్ 2,000 పి పి యం వేప నూనెను 200 యంల్ తీసుకుని ఒక ఎకరకు పిచికారి చేయాలని సూచించారు. అనంతరం రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ అధికారుల నిర్వహించిన సమావేశంలో రైతులు సబ్సిడీతో ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో అలేఖ్య, రైతుసేవాకేంద్రం సహాయకులు పద్మావతి, నవనీత, ఆ గ్రామ జెడ్.బి.యన్.ఎఫ్‌స్టాఫ్ ఓబుళపతి,చంద్రాయుడు, ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఫెడరేషన్ కప్ బాడీ బిల్డింగ్‌కు ఎంపిక



కదిరి, మేజర్ న్యూస్: ఈనెల 22, 23 తేదీల్లో ఉత్తర ప్రదేశ్ లక్నోలో జరగనున్న జాతీయ స్థాయి ఫెడరేషన్ కప్ బాడీ బిల్డింగ్ పోటీలకు కదిరి పట్టణంలోని లోటస్ జిమ్ నిర్వాహకులు రమేష్ ఎంపికైనట్లు రాష్ట్ర బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు స్వామి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రాజు, కమిటీ చైర్మన్ గల్లా శ్రీను, ఉమ్మడి కృష్ణాజిల్లా బాడీ బిల్డింగ్ ప్రధాన కార్య దర్శి అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ రాయలసీమ నుండి రమేష్ ఎంపీ కావడం హర్షనీయ మన్నారు. పోటీల్లో విజయం సాధించి రాష్ట్రాన్ని మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు అభినందించారు. ఈ సందర్భంగా లోటస్ నిర్వాహకులు రమేష్ మాట్లాడుతూ జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ కప్ కు ఎంపిక చేసినందుకు రాష్ట్ర అధ్యక్షుడు ,ప్రధాన కార్య దర్శి కమిటీ చైర్మన్ లకు అభినందనలు తెలిపారు. ఈనెల 22 23 తేదీలలో ఉత్తర ప్రదేశ్లోని లక్నో లో జరుగుతున్న జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ పోటీల్లో విజయం సాధిస్తానని తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న జెసిబి,ట్రాక్టర్ సీజ్

అగళి మేజర్ న్యూస్: ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం రావడంతో ఎస్సై వీరేష్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి వెళ్లి జెసిబి ఒక ట్రాక్టర్ ను సీజ్ చేసినట్లు ఎస్సై వీరేష్ తెలిపారు. అగలి మండలంలో ని ఉప్పర తొనసనపల్లి గ్రామ సమీపంలోని వంకలో మంగళవారం తెల్లవారుజామున ఇసుకను తవ్వుతున్న జెసిబి తో పాటు ఒక ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కర్ణాటక రాష్ట్రం ఉప్పరపాలెం కు చెందిన పాత లింగయ్యకు చెందిన ట్రాక్టర్ ను,అగలి మండలం పి. బ్యాడిగెర గ్రామానికి చెందిన కిరణ్ కు చెందిన జెసిబి ని టాక్టర్ లోకి ఇసుకను లోడ్ చేస్తుండగా పట్టుకున్నారు. దీంతో ట్రాక్టర్ జెసిబి ని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను కర్ణాటకకు తరలిస్తున్నట్లు గుర్తించి వాటిని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరేష్ తెలిపారు.



## పకడ్బందీగా ‘పది’ పరీక్షలు నిర్వహించాలి : డిఆర్ఓ




**పుట్టపర్తి మేజర్ న్యూస్: మార్చి** 17వ తేదీ నుంచి నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా డిఆర్ఓ విజయ సారథి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మార్చి 17 నుంచి జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్ప తో పాటు పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు 23,730 మంది విద్యార్థులు హాజరు కానున్నారన్నారని, పరీక్షల నిర్వహణకు జిల్లాలో449 కేంద్ర లను ఏర్పాటు చేసి చీఫ్ సూపరింటెండెంట్లు, రూట్ ఆఫీసర్లు, సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించామన్నారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చూడాలని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, వైద్యశిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలు జరిగి ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని, పోలీసు అధికారులు, లేబర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పరీక్షలు జరుగు సమయంలో సెలఫోన్లకు అనుమతి లేదన్నారు. మార్చి 17 నుండి 31 మార్చి వరకు 10 తరగతి పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 వరకు నిర్వహించబడునని, ఎలాంటి పొరబాట్లు జరగకుండా జాగ్రత్తగా విధులను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో సెల్ ఫోన్లు భద్రపరుచుటకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మధ్యాహ్నం సమయములో ఓపెన్ స్కూల్ మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు 19 పరీక్ష కేంద్రాలలో పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. 780 మంచి అభ్యర్థులు హాజరుకానున్నారన్నారు.

## ఆక్రమణలకు క్రమబద్ధీకరించుకోవడానికి దరఖాస్తు చేసుకోండి

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** కదిరి రెవెన్యూ డివిజ న్ పరిధిలో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించు కోవడానికి దరఖాస్తులను మీసేవ కేంద్రాలు, గ్రామ,వార్డు సచివాలయం ద్వారా సమర్పించు కోవచ్చని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆర్డీవో వీవీఎస్ శర్మ తెలిపారు. ఆర్డీవో మాట్లాడుతూ ఈ ప్రక్రియను సులభతరం చేయడం నిరుపేద కుటుంబాలకు ఉపశమనం అందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీంను 2025 ప్రారంభించిన ప్రభుత్వం జీవో నెంబర్ 30 యాక్ట్ ప్రకారం మేరకు 2019 కి ముందు ఆర్ సి సి, అస్బె స్టాస్ పైకప్పులతో ఇటుక కోడలు నిర్మాణం ద్వారా ఆక్రమించబడిన ప్రభుత్వ భూములు మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారని తెలిపారు. 2025 డిసెంబర్ 31 తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించబ డుతుందని వివరించారు. ప్రత్యేకంగా మహిళల లబ్ధిదారుల పేర్లపై భూమి పట్టాలు జారీ చేయబడతాయి అన్నారు. ఆమోదం పొందిన రెండు సంవత్సరాల తర్వాత పూర్తి యాజమాన్యం హక్కులు మంజూరు చేయబడును అన్నారు. 150 చదరపు గజాల వరకు ఉన్న ఆక్రమణలను ఉచితంగాను, ఆలయ వర్గం ఆధారంగా పెద్ద ప్లాట్ లకు చార్జీలు వర్తిస్తాయన్నారు. 450 చదరపు గజాల దాటిన ఆక్రమణలకు ప్రాథమిక విలువకు ఐదు రెట్లు చెల్లింపు, లేఅవుట్లు, ప్లాట్లు, కాలువ కట్టలు, నది తీరాలు, మాస్టర్ ప్లాన్ జోన్లతో సహా కొన్ని ప్రాంతాలు అనర్హమైనవని దరఖాస్తుదారులు ఆదాయ ప్రమాణాలు కనుగొనంగా ఉండాలన్నారు. ఫోర్ వీలర్ వాహనం ఉండరాదని, ఆస్తి పన్ను, విద్యుత్ పన్ను, నీటి బిల్లుల ద్వారా అర్హతను ధ్రువీకరించ బడుతుందని వివరిం చారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో కోరారు.

## వైసీపీ ఎల్లప్పుడూ ప్రజా పక్షమే

### - రాష్ట్ర సమస్యలను ప్రస్తావిస్తే ఎదురుదాడి చేస్తారా? - నగర మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్ర సమస్యలు పార్లమెంట్ లో ప్రస్తావిస్తే వాటికి పరిష్కారం లభిస్తుందని వైసీపీ పార్లమెంట్ సభ్యుడు మిథున్ రెడ్డి ప్రయత్నం చేస్తే కూటమి ఎంపీలు దానిని కూడా విమర్శలు చేయడం సిగ్గుచేటు అని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. తన క్యాంప్ కార్యాలయంలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ఎప్పుడూ ప్రజా సమస్యలపై పోరాడుతూ ఉంటుందన్నారు. అందులో భాగంగా వైసీపీ పార్లమెంట్ సభ్యుడు మిథున్ రెడ్డి పార్లమెంట్ సమావేశాలలో రాష్ట్ర సమస్యలను ప్రస్తావించారన్నారు. దేశంలోనే అతి పెద్ద మార్గదర్శి చిట్ ఫండ్ మోసాల గురించి,విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రవేటీకరణ నిలుపుదల, పోలవరం, రాష్ట్రంలో మెడికల్ కళాశాలల నిర్మాణం పూర్తి వంటి సమస్యలను పార్లమెంట్ వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళ్లారన్నారు. అయితే కూటమి ఎంపీలు రాష్ట్ర సమస్యల పరిష్కారంలో పార్లమెంట్ సభ్యుడు మిథున్ రెడ్డికి మద్దతుగా నిలవాల్సింది పోయి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే మిథున్ రెడ్డి మాట్లాడుతున్నారని విమర్శలు చేయడం సరికాదన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మీద చేస్తున్న ఆరోపణలకు ప్రజా సమస్యల గురించి ఎంపీ మిథున రెడ్డి మాట్లాడిన అంశాలకు సంబంధం లేకున్నా కావాలనే పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి మీద ఆరోపణలు చేస్తున్నారన్నారు. కేవలం పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి పై వ్యక్తిగత కక్షతోనే టీడీపీ నేతలు ఆరోపణలు చేస్తున్నారన్నారు. గతంలో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదివించేందుకు ఫీజురీఎంబర్స్మెంట్ పథకాన్ని అమలు చేస్తే ఆయన తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా ఏ ఒక్క సంక్షేమ పథకం అమలు చేయకుండా కేవలం కక్ష సాధింపులకే పరిమితం అయ్యిందని విమర్శించారు. ఇప్పటికైనా కూటమి నేతలు ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు.

## అనంత బాలోత్సవానికి ముమ్మర ఏర్పాట్లు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఈనెల 14, 15, 16వ తేదీల్లో నిర్వహించనున్న అనంత బాలోత్సవ కార్యక్రమం ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. మంగళవారం గిల్డాఫ్ సర్వీస్ స్కూల్ లో విద్యార్థి నాయకులు పరమేష్ ఆధ్వర్యంలో చలవ పందిరిలు ఏర్పాటు చేశారు. లలిత కళా పరిషత్ లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సిద్దు,భీమేష్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి - డీఎస్పీ

**-200ఆటోలతో పుట్టపర్తిలో మానవహారం**

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి లో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లతో డీఎస్పీ విజయ్ కుమార్ సమావేశమయ్యారు. రోడ్డు ప్రమాదాలపై ప్రతి ఒక్కరికి ఆయన అవగాహన కల్పించారు. అనంతరం వారితో రోడ్డు భద్రతా ప్రతిజ్ఞను చేయించి గణేష్ కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పక పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని వేగం కన్నా క్షేమము ముఖ్యమన్న విషయాన్ని గుర్తించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ యూనిఫామ్ కలిగి ఉండాలన్నారు. ప్రపంచ దేశాల నుంచి పుట్టపర్తికి సేవాదృక్పథంతో భక్తులు వస్తుంటారని అటువంటి భక్తుల పట్ల ఆటో డ్రైవర్లు కూడా సేవా దృక్పథం కలిగి ఉండాలన్నారు. ఎవరైనా పొరపాటున ఆటోల్లో వస్తువులు పోగొట్టుకుంటే తిరిగి వారికి అప్పగించాలని సూచించారు.




ప్రతి ఒక్క ఆటో డ్రైవరు ఆటోల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎంతో ఉపయోగ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి రూరల్ సీఐ సురేష్, కొత్తచెరువు సీఐ ఇందిరా, నల్లమడ సీఐ నరేంద్ర రెడ్డి, ఎస్ఐలు లింగన్న, శ్రీరాములు పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## నేడు మంత్రి సవితమ్మ పర్యటన వివరాలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో ఉదయం 10గంటలకు పెనుకొండ మండలం గొల్లపల్లి రిజర్వాయర్ నందు జల హారతి కార్యక్రమం 12:00గంటలకు సోమందేపల్లి మండలం మాగే చెరువు గ్రామంలో కొల్హాపురి మహాలక్ష్మి అమ్మవారి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని అందుకోసం నియోజకవర్గం కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనవలసిందిగా పార్టీ కార్యాలయం నుంచి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు కూడా హాజరు కావాలని కోరారు.

## ఎపియుడబ్ల్యుజె జిల్లా విస్తృతస్థాయి సదస్సుకు తరలి రండి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని పాత్రికేయులకు ఏపీడబ్ల్యుజే జిల్లా కమిటీ సభ్యులు మంగళవారం ఒక వ్యాపార సముదాయం కాంప్లెక్స్ నందు సమావేశం ఏర్పాటు చేశారు. విలేకరుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యతగా ఒక వేదికగా ధర్మవరంలో ఏపీడబ్ల్యుజే యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా ఇస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఆ సమావేశానికి ఎమ్మెల్యేలు మంత్రులు ఉన్నతాధికారులు హాజరవుతున్నారని 13వ తేదీ చలో ధర్మవరం అంటూ కదిలి రావాలని జిల్లా అధ్యక్షులు పుల్లయ్య పిలుపునిచ్చారు. మండల పాత్రికేయులను ఆత్మీయంగా ఆహ్వానిస్తు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ధర్మవరం డివిజన్ ప్రధాన కార్యదర్శి అజయ్, నెట్టెం మల్లికార్జున మండల పాత్రికేయులు సుధీర్ రెడ్డి, మహేష్, రామాంజనేయులు, సురేష్, మనోహర్, సాయి, బాబా ,శివ, ఆది, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# గర్భిణులకు అన్నదానం

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** పదేళ్ళ నుండి గర్భిణిలకు నిర్విరామంగా అన్నదానంను ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల నుండి గర్భనీ మహిళలు చికిత్సల కోసం వస్తున్నారని వారికి పౌష్టికాహారం అందించడమే దయంగా బీసీ సంక్షేమ శాఖ చేనేత జోలి శాఖ మంత్రి సవితమ్మ ట్రస్ట్ ద్వారా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం నిర్విరామంగా కొనసాగుతుందని తెలియజేశారు. మంగళవారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా గర్భిణిలకు మొదటిగా అన్నదాన మొదలు పెట్టిన కన్వీనర్ సిద్దలింగప్ప ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు ఓంకార్, పట్టణ అద్యక్షులు వడ్డే సూరీ గర్భిణిలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తు, గర్భిణిలకు పౌష్టిక



ఆహారం అందిస్తున్న మంత్రి సవితకు గర్భిణిలు, వైద్యశాల సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నిషియన్ అనిల్, పెనుకోండ నియోజకవర్గ తేదేపా కార్యదర్శి శివశంకర యాదవ్, మాజి ఎంపిటిసి కిష్ట, వడ్డి శివప్ప, నాగరాజ్ యాదవ్, జనసైనికుడు నాగరాజు, ఐటిడిపి సోమందేపల్లి మండల ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, నరేంద్ర, హరి, నరేంద్ర, మంజు తదితరులు పాల్గోన్నారు.

## మందుబాబుల చేతి వాటానికి ఉలవ పంట నిప్పుకు ఆహుతి

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మందుబాబుల చేతి వాటానికి నిప్పు అంటుకొని గుమ్మయ్య గారి పల్లికి చెందిన రైతు కమ్మ వెంకటేష్ బహువర్శిక పంటగా కందిచెలో వేసిన 3 ఎకరాల ఉలవ పంట, రైతు చాకలి హేమాద్రి 2ఎకరాలు కంది, మరో రైతు చాకలి లక్ష్మినారాయణకు చెందిన 2ఎకరాల కంది పంట నాశనం అయ్యింది. తరచూ చేలల్లో తాగుబోతులు ఆగడాలు ఎక్కువ



అవుతున్నాయని రైతులు వాపోయారు. ఇప్పటికే రెండు, మూడు సార్లు ఇలా నిప్పు అర్పామని, ఇవ్వాలా చుట్టు పక్కల 10 మంది రైతుల దాకా కలసి మంటలు అర్పాలని చూసామని, ఫైర్ ఇంజన్ వచ్చేలోగా పెద్ద ఎత్తున మంటలు ఎగసి పంట తగలబడి పోయిందని తెలిపారు.

## డిజిటల్ రైతు గుర్తింపు కార్డు ఉంటేనే వ్యవసాయ ప్రయోజనాలకు అర్హత

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని సొంత భూమి కలిగిన ప్రతి రైతు ప్రభుత్వం మంజూరు చేసే డిజిటల్ గుర్తింపు కార్డు (రైతు విశిష్ట సంఖ్య కార్డు) కలిగి ఉండాలని లేదంటే ప్రభుత్వం అందించే అన్ని రకాల వ్యవసాయ ప్రయోజనాలకు అనర్హులుగా మిగిలిపోతారని విడపనకల్ మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య సూచించారు. మంగళవారం నియోజకవర్గంలోని విడపనకల్ మండలం గడేకల్, ఎన్. తిమ్మాపురం గ్రామాలలో వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ప్రభుత్వం అందించే 11 అంకెల డిజిటల్ గుర్తింపు కార్డు ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఫిబ్రవరి 28 తేదీ వరకు డిజిటల్ గుర్తింపు కార్డు నమోదుకు అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. డిజిటల్ గుర్తింపు కార్డు కలిగిన రైతులకు మాత్రమే ప్రభుత్వం అందించే పంటల భీమా, పీఎం కిసాన్ యోజన, పంట నష్ట పరిహారం, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ పరికరాలపై రాయితీ లాంటి ప్రయోజనాలకు అర్హత కలిగి ఉంటారని అవగాహన కల్పించారు. ఓటీపీ ద్వారా విశిష్ట గుర్తింపు సంఖ్య పొందే వెసులుబాటు ఉంటుందని గుర్తు చేశారు. ఈ అవకాశాన్ని మండల వ్యాప్తంగా రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## నకిలీ కరెన్సీ నోట్ల ముఠా సభ్యుల అరెస్ట్

**నకిలీ కరెన్సీ నోట్లు, రెండు ద్విచక్ర వాహనాలు సీజ్**




**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా కదిరిలో జనవరి ఏడవ తేదీన నకిలీ కరెన్సీ నోట్లు ఇచ్చి తప్పించుకు తిరుగుతున్న ముఠా సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. పుట్టపర్తి ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ



రత్న కేసు వివరాలను వెల్లడించారు. జనవరి 7వ తేదీన కదిరిలో ముదిగుబ్బ మండలం జిన్నేపల్లికి చెందిన నాగేష్ అనే వ్యక్తి రెండు పొట్టేల్లను 30 వేలకు కొనుగోలు చేసిన కర్ణాటక కు చెందిన నిందితులు ఆ రైతుకు నకిలీ కరెన్సీ నోట్లు ఇచ్చి వెళ్లిపోయారు. ఆలస్యంగా గుర్తించిన రైతు నగేష్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీసీటీవీ ఫుటేజీలు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితులను కదిరి మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి వద్ద అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. నిందితుల నుంచి 30 వేల రూపాయలు నకిలీ కరెన్సీ నోట్లు, 20500 ఒరిజినల్ నగదు స్వాధీనం చేసుకొని రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. కర్ణాటక రాష్ట్రం బాగేపల్లి చెందిన ఈ నిందితులు 6 లక్షల రూపాయలు నకిలీ కరెన్సీ నోట్లు ఓ వ్యక్తి నుంచి తెచ్చుకున్నారని దర్యాప్తులో భాగంగా ఆ వ్యక్తి ఎవరన్నది తెలుసుకుంటామన్నారు. నిందితులు అనంతపురం, ఉరవకొండ ప్రాంతాల్లోని గొర్రెల సంతల్లో కూడా ఇలా నకిలీ కరెన్సీ నోట్లు ఇచ్చినట్లు సమాచారం ఉందని బాధితులు వారిని గుర్తించి ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి విచారిస్తామన్నారు.

## చెరువు రోడ్డు డ్రైనేజ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని చెరువు రోడ్డు నుంచి సరస్వతి విద్యా మందిర్ స్కూల్ దగ్గర నిల్వ ఏర్పడినది. డ్రైనేజీ నీరు యధావిధిగా పోవడానికి సరస్వతి విద్యా మందిర్ దగ్గర నుంచి పాత పోలీస్ స్టేషన్ పక్కనగల డ్రైనేజ్ కాలువలోకి కలిపే విధంగా సిసి డ్రైనేజ్ ఏర్పాటు చేయాలని స్థానిక చెరువు రోడ్డు కాలనీవాసులు కోరారు. వెంటనే మంత్రి సవితమ్మ సూచనల మేరకు సమస్యను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, సచివాలయ ఇంజనీర్లు అక్కడికి వెళ్లి సమస్యను పరిశీలించి డ్రైనేజ్ వెళ్ళుటకు సరస్వతి విద్యా మందిర్ దగ్గర నుంచి పాత పోలీస్ స్టేషన్ ప్రక్కగా గల డ్రైనేజీ కాలువ వరకు కొత్తగా సిసి డ్రైనేజ్ కొరకు ప్రతిపాదనలు పంపుతునున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, అరుణమ్మ, శ్రీదేవి, కురుబ నంజుండ చెన్నరాయుడు, సోము, బాబా ఫక్రుద్దీన్, గోపాల్, సాయి రమేష్ తదితర నాయకులు, కార్యకర్తలు, సచివాలయం ఇంజనీర్లు పాల్గొన్నారు.

## ఏపీడబ్ల్యూజె జిల్లా స్థాయి సదస్సు

### – ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును ఆహ్వానించిన జిల్లా కమిటీ అధ్యక్షులు పుల్లయ్య



మడకశిర, మేజర్ న్యూస్ :వచ్చే బుధవారం ధర్మవరం లో నిర్వహించే ఏపీ డబ్ల్యూజె జిల్లా స్థాయి సదస్సు నిర్వహిస్తామని జిల్లా కమిటీ అధ్యక్షులు పుల్లయ్య తెలిపారు. స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి వసతి గృహం వద్ద మంగళవారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వచ్చే బుధవారం ధర్మవరంలో యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా విస్తృతస్థాయి సదస్సుకు హాజరు కావాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు జిల్లా కమిటీ అధ్యక్షులు పుల్లయ్య ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో ధర్మవరం డివిజన్ ప్రధాన కార్యదర్శి అజయ్,నాయకులు నెట్టెం మల్లికార్జున, పాత్రికేయ మిత్రులు, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు సన్మానం



మడకశిర, మేజర్ న్యూస్ :స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి వసతి గృహం వద్ద మంగళవారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ని విద్యుత్ శాఖ ఏడి రఘు మర్యాద పూర్వకంగా కలిశారు. తొలుతగా ఆయన వారికి శాలువా కప్పి, పుష్ప గుచ్చం అందచేసి సన్మానించారు. అనంతరం నూతనంగా విద్యుత్ శాఖ ఏడి గా పదవి బాధ్యతలు చేపట్టిన రఘు కు వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,, తదితర నాయకులు పాల్గొన్నారు.

## తూకం సక్రమంగా ఉండాలి : ఆర్డీవో



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ప్రభుత్వం పేదలకు అందించే నిత్యవసర సరుకులు తూకాలు సరిగా ఇచ్చి సకాలంలో సక్రమంగా పంపిణీ చేయాలని పుట్టపర్తి ఆర్ డి ఓ సువర్ణ తెలిపారు. మంగళవారం ఆమె స్థానిక బియ్యం గోడౌన్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఇందుకు సంబంధించి బియ్యం గోడౌన్ క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడారు. తూకా లు తేడా రాకుండా ముందు స్టాకు సరిచూసుకొని లబ్ధిదారులకు ఎలాంటి సమస్యలు రానివ్వకుండా బియ్యం, తో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలన్నారు. ఈమె వెంట తహసీల్దార్ అనంత చారి, సిబ్బంది ఉన్నారు.

## మల్లారెడ్డిపల్లిలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన



లేపాక్షి,మేజర్ న్యూస్: మండల పరిధిలోని మల్లారెడ్డి పల్లి లో మంగళ వారం బైల్ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహిం చారు. హెూమాలు, మేళ, తాళాలు డప్పులు వాయిద్యాలతో నడుమ అర్చకులు పూజ నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి.. భక్తిశ్రద్ధలతో స్వామి వారి విగ్రహ ప్రతిష్టా పన లో భక్తులు అధికంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రామ్మూర్తి స్వామి, కమిటీ సభ్యులు, గ్రామస్తులు,గ్రామ పెద్దలు, ఇతరులు పాల్గొన్నారు

## మహాన్యూస్ డైరీల ఆవిష్కరణ..

మడకశిర మేజర్ న్యూస్:మడకశిర పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మహాన్యూస్ 15వ వార్షికోత్సవం సందర్భంగా మహా న్యూస్ రిపోర్టర్ డాక్టర్ ఆంజనేయులు మహా న్యూస్ డైరీలను ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ..మహా న్యూస్ యాజమాన్యానికి మరియు కుటుంబ సభ్యులకు ప్రతి ఒక్కరికి మహా న్యూస్ 15వ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీతో పాటు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సహెూదరులు మరియు రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## 'శివుడి చెంతనే భక్తుడు' పోస్టర్ విడుదల

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్తపల్లి బండపై శ్రీధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామివారి సన్నిధానం ఆవరణలో శివాలయం వద్ద ఈనెల 26 వ తేదీ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివలింగం విగ్రహ స్పర్శ దర్శనం జలాభిషేకం, పూజా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురు స్వామి తెలిపారు. ఈసందర్భంగా శివుడి చెంతనే భక్తుడు పోస్టర్లు తహశీల్దార్ అనంతాచారి చేతుల మీదుగా మంగళ వారం రెవెన్యూ కార్యాలయంలో విడుదల చేసినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా 26 బుధవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం వరకు 6 వరకు భక్తాదులు స్వయంగా శివలింగం పైన శిరసు వంచి నమస్కరించి ఓం నమశ్శివాయ పంచాక్షరీ స్మరిస్తూ శ్రీశైలం పుణ్యక్షేత్రం తరహాలో జలాభిషేకం, పుష్పం, ఫలం, పత్రం నైవే ద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు సమర్పించే సౌకర్యాలు కల్పించారు. సాయంత్రం 6 గంటల నుండి తెల్లవారు జాముున వరకు జాగరణ



కార్యక్రమాలలో భాగంగా చిన్నారుల భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శన జానపద కళాకారుల భజన, కోలాటం,చెక్కభజన జక్కి బృందం నృత్యాలు, హరినామ సంకీర్తన తదితర సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, విఆర్ఓలు బాలప్ప, రమణ స్వామి, ఆపరేటర్ విశ్వ నాథ్ రెడ్డి,మాజీ కో ఆప్షన్ సభ్యులు టైలర్ నిజాం, రఘురా మిరెడ్డి,ఆలయ సేవకులు పంక్చర్ షాప్ సోము,శ్రీపాద చరణ్, విఆర్ఏ లు సోము, రమేష్, గంగరాజు,శీను, భక్త మండలి సభ్యులు పాల్గొన్నారు

## రహదారి భద్రత వారోత్సవాలపై అవగాహన

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల కు రహ దారి భద్రత పైన అవగాహన కల్పించాలని నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో రవాణా శాఖ వారిచే అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్కూల్ హెడ్ మాస్టర్ మణికంఠ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ రహదారి భద్రత పై అవగాహన ఉండాలని అలాగే సూచనలు పాటించాలని తెలిపారు.మీలో ఎవరు ఎంత గొప్ప వార వుతారో తెలియదు కాబట్టి ఇప్పటి నుండి రహదారి సూచనలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలకు చోటివ్వకుండా ఉంటుందని తెలిపారు.కదిరి ఎంవిఐ వరప్రసాద్ మాట్లాడుతూ రహదారి సూచనలు పాటించడం చాలా ముఖ్యమని, అందరూ సూచనలు పాటించి ప్రమాదాలు నివారిం చాలని కోరారు. హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ వినియోగం వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. అలాగే విద్యార్థులు ఎక్కువగా వాహనాల పైన అవగాహన లేకుండా నడిపేస్తున్నారు. వాటి వల్ల ప్రమాదాలను కొని




తెచ్చుకుంటున్నారని అందువల్ల వయసు నిండని వారు వాహ నాల జోలికి వెల్ల కూడదని తెలిపారు.తదుపరి ఆటో డ్రైవర్స్, యజమానులతో బస్టాండ్ ఆవరణ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. స్కూల్ టీచింగ్ స్టాఫ్, ఆటో డ్రైవర్స్ పాల్గొన్నారు.

## సాగునీరు వృథా కాకుండా చూడండి

### – జిల్లా సీపీఐ కార్యదర్శి వేమయ్య యాదవ్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : కరువు సీమలో సాగు, తాగునీరు లభించడం ఎంతో అపు రూపమని, ఉన్న కొద్దిపాటి వనరులను సద్వినియోగం చేసుకోనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని యోగి వేమన రిజర్వాయర్ ద్వారా వందలాది ఎకరాల సాగుకు వినియోగించే నీటిని వృథా కాకుండా తగు చర్యలు చేపట్టాలని నీటి పదార్థాల శాఖ ఏఈ రాముకు మంగళవారం జిల్లా సీపీఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ వినతిపత్రం అందజేశారు. ఎటువంటి ముందస్తు చర్యలు, కాలువల మరమ్మత్తు చేయక మద్దిలేరు రిజర్వాయర్ నుండి సుమారు 72 క్యూ సెక్కుల నీటిని ఉన్న ఫలంగా వదలడం వలన సాగునీరు వృథా అయ్యాయన్నారు. యోగివేమన రిజర్వాయర్ లోని నీటిని కాలువల ద్వారా చెరువులు నింపడానికి వదిలిన నీరు కాలువలు పూడిక తో నిండిపోవడం, ముళ్ళ కంపలు పేరుకుపోవడంతో గమ్యస్థా నానికి చేరక వృథాగా పోయాయన్నారు. గతంలో సైతం హడావిడిగా నీటిని వదలడం వలన నీరు వృథా అయ్యాయని ఇటువంటి తిరిగి జరగకుండా అధికారులు ముందస్తుగా కాలువల మరమ్మత్తు, పూడికతీత చేపట్టాలని తద్వారా ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. రైతులకు ఉపయోగ పడుతుందని పేర్కొ న్నారు. సాగు నీరు వృథా కాకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని వారు ఈ సందర్భంగా కోరారు, కాలువల మరమ్మత్తు, పూడికతీత చేపట్టి రిజర్వాయర్ పరిధిలోని అన్ని చెరువులను 20 రోజుల లోగా నీటితో నింపుతామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, మహదేవ్, కమతం కాటమయ్య, మండల కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొ న్నారు.



## కియో కరాటే ఛాంపియన్ పోటీలలో కదిరి విద్యార్థులు ఉత్తీర్ణత



కదిరి రూరల్, మేజర్ న్యూస్: ఈనెల 9న విజయవాడ లోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఛాంపియన్ పోటీలలో కదిరి పట్టణానికి చెందిన విద్యార్థులు పాల్గొని ఉత్తీర్ణత సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ , కరాటే రాష్ట్ర కియో ప్రెసిడెంట్ విల్ టెన్స్ శాస్త్రి అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కొండూరు కీర్తన పాల్గొన్నట్లు కరాటే మాస్టర్లు మురళీకృష్ణ ఆంజనేయులు తెలిపారు. రాష్ట్రస్థాయి ఛాంపియన్ పోటీలకు సిరి, నిఖిత, డింపు, ఉజ్వల్, సాత్విక్, ప్రగ్నేష్ ,చరణ్ కుమార్, నిశాంత్, అబ్దుల్, వెంకట్, జస్వంత్, రాజేష్, నూరు మొహమ్మద్, మోహన్, రత్న, జయవర్ధన్ నాయక్, సూరత్, పునీత్ రాయల్ పాల్గొంటారని తెలిపారు.

## రంగరాజన్‌పై దాడిని ఖండించిన అర్చకులు



కదిరి, మేజర్ న్యూస్: తెలంగాణ లోని చిలుకూరి బాలాజీ ఆలయంలో నిత్యం శ్రీవారికి పూజా కైంకర్యాలు నిర్వహిస్తూ ధర్మ పరిరక్షణ కి ఆలయ సాంప్రదాయాలు పవిత్రతను కాపాడేందుకు తపన పడుతున్న రంగరాజన్ పై హిందువుల ముసుగులో భౌతిక దాడికి పాల్పడడంపై మంగళవారం పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు నరసింహ వసంతా చార్యులు కుమార్ రాజా స్వామి, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, బిజెపి నాయకులు ఆలయం తూర్పు రాజగోపురం వద్ద నిరసన వ్యక్తం చేశారు. , హిందూ ఆలయాలపై ఇస్తాను రీతిగా మాట్లాడడం, భౌతిక దాడులకు పాల్పడడం సంఘటనలు జరుగుతున్నాయని ప్రభుత్వాలు ఇటు వంటి వాటిపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రంగరాజన్ పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తలుపుల గంగాధర్, ఇతరులు పాల్గొన్నారు.

# వైద్యం అందాలంటే కష్టాల కడలి దాటాల్సిందే!

– దయనీయంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వ్యవహారం – చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం – అందుబాటులో లేని సిబ్బంది వైద్యులు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యం అందాలంటే కష్టాల కడలిని దాటాల్సిన పరిస్థితి నెలకొంది. ఎటు చూసినా సమస్యల సుడిగుండంతో రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షించి వాటిని పరిష్కరించాల్సిన అధికార యంత్రాంగం తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ తమ పబ్బాన్ని గడిపేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగంలో కనీస వసతుల కల్పనలో అధికారులు చేస్తున్న నిర్లక్ష్యానికి రోగులు పడుతున్న బాధలు వర్ణనాతీతంగా మారాయి. ఒక్క బెడ్ కు ఇద్దరు ముగ్గురు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే రాష్ట్రంలోని పరిస్థితి ఏమాతిదోయ్ అర్థమవుతుందో.





### అందుబాటులో లేని బెడ్లు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యవసర వైద్యం కోసం వచ్చే రోగులు రోజుకు దాదాపుగా 3000 మంది వస్తారు. వారికి సరైన వైద్య సేవలను అందించే క్రమంలో వివిధ రకాలైన సౌకర్యాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి అందించాల్సిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యంతో వ్యవహరిస్తుండడంతో రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అత్యవసర వైద్య విభాగంలో కేవలం నామమాత్రంగా 19 బెడ్లను ఏర్పాటు చేశారు. వాటిలో ఐదు బెడ్లు మరమ్మతులకు గురయ్యాయి. కనీసం పడుకునేకి ఇబ్బందిగా మారడంతో వాటిపై ఉన్న ఇనుప కడ్డీ మీదే కూర్చొని వైద్యాన్ని పొందుతున్న వైనాలు రోజు రోజుకి కనిపిస్తుంటాయి.

### నివేదించిన తీవ్ర నిర్లక్ష్యం..

అత్యవసర వైద్య విభాగానికి సంబంధించి ప్రత్యేకమైన అన్ని వసతులతో కూడిన బెడ్లను ఏర్పాటు చేయమని వాటికి సంబంధించిన నివేదికలో వైద్యులు అందించారు. కానీ వాటిని అందించడంలో ఉన్నతాధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. కేవలం తమ స్వార్థ ప్రయోజనాలతో ఆసుపత్రిని భ్రష్టు పట్టిస్తున్న వైనం పెద్ద ఎత్తున కనిపిస్తోంది. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు వాటిని పర్యవేక్షించకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. కేవలం నామమాత్రపు పర్యవేక్షణలో నిర్వహించి ఉన్నతాధికారులు కార్యాలయానికే పరిమితమవుతున్నారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### అందుబాటులో లేని స్రెచ్చర్లు, వీల్ చేర్లు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి నిర్లక్ష్యపు గ్రహణం వీడేందుకు ఎంత సమయం పడుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఆదివారం నగర శివారులోని ఆలమూరు రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు, అదే సమయానికి నగరానికి చెందిన ఓ వ్యక్తి సైకిల్ మీద నుంచి పడి నడవలేని పరిస్థితుల్లో ఆసుపత్రికి చేరుకున్నాడు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని సీటీ స్కాన్ కు తీసుకెళ్లేందుకు స్రెచ్చార్ లేక తీవ్ర అవస్థలు పడ్డారు. ఏకంగా వ్యవహారం మాటల యుద్ధం వరకు జరిగింది. అత్యవసర వైద్య విభాగంలో కనీస సౌకర్యాలు కల్పించకుండా అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నారు అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116


## ప్రతి రైతు ఈ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి



హిందూపురం మేజర్ న్యూస్:–రూరల్ మండల పరిధిలోని కొటిపి, అప్పల కుంట గ్రామాలలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఆర్.సురేంద్ర నాయక్ కొటిపి,అప్పల కుంట గ్రామాల్లో పలువురు రైతుల పొలాలను పరామర్శించి మొక్కజొన్న, రాగి పంటలను పరీక్షించారు. పంటలకు ఎలాంటి ఎరువులు వాడాలో చీడ పీడల కు వాడాల్సిన మందులను రైతులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా సురేంద్ర నాయక్ మాట్లాడుతూ ఈ రిజిస్ట్రేషన్ కొరకు పట్టాదారు పాస్ బుక్కు, ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్ తీసుకొని రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ విస్తరణ అధికారి లక్ష్మీనారాయణ, రైతు సేవా కేంద్ర సిబ్బంది గోవిందరాజులు, దిల్షాన, రైతు లు పాల్గొన్నారు.

## ప్రజలకు బాధ్యతగా వైద్య సేవలు అందించాలి

– డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ విబి దేవి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ వైద్య సిబ్బందికి కళ్యాణదుర్గలో డివిజనల్ స్థాయి సమీక్ష సమావేశం కళ్యాణ్ దుర్గం లోని ఆర్డిటి సంస్థ కార్యాలయం సమావేశ భవనం నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి దేవి మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయపాలన పాటించడంతోపాటు సమయానికి ఎఫ్ ఆర్ ఎస్ నమోదు చేయాలని, అలాగే విధులలో ఉన్నప్పుడు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టే అన్ని ఆరోగ్య కార్యక్రమాల్లో మెరుగైన ప్రగతి నివేదికలు సాధించాలని, ముఖ్యంగా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, మాతా శిశు సంరక్షణ కార్యక్రమం,స్కూల హెల్త్ కార్యక్రమం, క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రోగ్రాం, మొదలగు అన్ని కార్యక్రమాలు యందు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే ప్రోగ్రాం అధికారి, డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది తమ పరిధిలోనిగ్రామాల్లోప్రతి ఇంటిని సర్వే నిర్వహించి ఎలిజిబుల్ కపుల్స్ యొక్క జాబితాలను తయారు చేయాలని అలాగే గర్భం దాల్చిన ప్రతి స్త్రీని గుర్తించి వీలైనంత తొందరగా రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా వారికి మెరుగైన వైద్య సేవలు అందించడానికి, సుఖ ప్రసాదం జరగడానికి,తల్లి బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడ్డానికి,తద్వారా మాతృ మరణాలు శిశు మరణాలు నివారించడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ కుమార్, డెమో త్యాగరాజు, ఆరోగ్య బోధనా అధికాకి గంగాధర్ తో పాటు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్వైజర్లు, యం ఎల్ హెచ్ పి లు,ఏఎన్ఎమ్స్, పాల్గొన్నారు.





## భూముల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోండి : ఆర్డీవో



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి డివిజన్ పరిధిలోని ఏడు మండలాలలో భూముల క్రమబద్ధీ కరణ కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీవో సువర్ణ తెలి పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మీసేవ, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తుల స్వీకరణ జరుగుతోందని తెలిపారు. వేగంగా ప్రామాణికమైన విధానాన్ని అందు బాటులోకి తెచ్చే విధంగా రెవెన్యూ యంత్రాంగంకృషిచేస్తుందని తెలిపారు.డివిజన్ పరిధిలో అభ్యంతరము లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి మరో కీలకంగా ముం దడుగు వేయడం జరిగిందని తెలి పారు. దీనివల్ల నిరుపేదలకు లబ్ది చేకూరుతుందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా సులభంగా క్రమబద్ధీకరణ చేసుకు నేందుకు ఒక మంచి అవకాశం రావడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ జీవో నెంబర్ 30ను అనుసరించి ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ 2025 పేరిట భూముల క్రమ భద్రీకరణ చేపడతామని తెలిపారు. డిసెంబర్ 31 వరకు ఈ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. క్రమబద్ధీకరణ పట్టాలను మహిళల పేరిట మాత్రమే పంపిణీ చేస్తామని తెలిపారు. తమ పూర్తి వివరాలను నిర్దేశించిన ధ్రువీకరణ పత్రాలతో మీ సేవ ద్వారా అప్లోడ్ చేయవలసి ఉంటుందని తెలిపారు. 2019 అక్టోబర్ 15 ప్రామాణిక తేదీగా తీసుకొని ఆ తేదీ కంటే ముందు ఆక్ర మణలలో ఉన్న భూములను నిబంధనలను అనుసరించి క్రమబద్ధీకరిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సీసీఎల్ఏ అధికారులు అత్యంత వేగంగా ప్రామాణికమైన దరఖాస్తు విధానాన్ని మీసేవ ద్వారా అందుబాటులోకి తీసుకు వచ్చారన్నారు. 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరణ, రిజిస్ట్రేషన్ ఫీజు సైతం చెల్లించిన అక్కర్లేదని తెలిపారు దారిద్రరేఖ కొద్దిగా ఉండి 151 నుండి మూడు వందల గజాలు లోపు ఆక్రమణలకు బేసిన్ ధరలో 15% రిజిస్ట్రేషన్ ఫీజులో 50% చెల్లించాలని దారిద్ర రేఖకు ఎగువ ఉన్నవారు పూర్తి రిజిస్ట్రేషన్ కి చెల్లించాలని తెలిపారు అర్హత కలిగిన లబ్ధిదారుల జాబితాను గ్రామ వార్డు కార్యాలయంలో ప్రదర్శిస్తామని అభ్యంతరాలు స్వీకరించి తాసిల్దారులు తుది జాబితాను సబ్ కలెక్టర్ ఆర్ డి ఓ కు పంపిస్తారన్నారు. చివరి నిమిషం వరకు వేచి చూడకుండా అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీవో కోరారు.



## ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష..

– రైతులకు సమస్యలు లేకుండా

### చూడాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం

మడకశిర, మెజర్, న్యూస్ :నియోజకవర్గ ప్రజలకు అదేవిధంగా రైతులకు తాగునీరు, సాగునీరు సమ స్యలు లేకుండా చూడాలని ఇరిగేషన్ శాఖ అధికారు లకు ఎమ్మెల్యే ఎమ్మెస్ .రాజు, తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సూ చించారు .స్థానిక పట్టణంలో ని , ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం వద్ద మంగళవారం వారు ఇరిగేషన్ శాఖ అధికారులు, సాగునీటి చెరువు సంఘం అధ్యక్షులతో వారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నియోజకవర్గ రైతులు ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. అటువంటి వ్యవసాయ ఆధారిత రైతులకు సాగునీరు అందించే బాధ్యత అధికారులపై ఉందన్నారు. అనంతరం ఇరిగేషన్ శాఖలో ఉన్న పలు సమస్యల పరిష్కారం పై వారు అధికారులతో చర్చించారు..రాబోయే వేసవి కాలాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకుని ప్రజలకు సాగునీరు, తాగు నీరు పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారు అధికారులకు పలు సూచనలు, సలహాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయాల్ వర్ధంతి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ ఓబుల దేవర చెరువు మండలం ఆధ్వర్యంలో మంగళవారం జన సంఘ వ్యవస్థాపకులు దేశం కోసం సర్వస్వాన్ని అంకితం చేసిన మహనీయులు శ్రీ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గారి వర్ధంతి సందర్భంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు వీరాంజనేయులు, సున్నం పల్లి రంగారెడ్డి , అశ్వర్ధప్ప, సురేష్, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.





## ఆలూరు సాంబ శివారెడ్డిని కలసిన మాజీ మంత్రి సాకే శైలజనాథ్



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గానికి చెందిన వైసీపీ నేత ఆలూరు సాంబశివారెడ్డిని ఆయన స్వగృహంలో మాజీ మంత్రి వైసీపీ నేత సాకే శైలజనాథ్ మర్యాద పూర్వకంగా కలిశారు.సాకే శైలజనాథ్ గత కొద్ది రోజుల క్రితం వైసీపీ పార్టీలోకి చేరడంతో పాటు నేడు అనంతపురం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తుండటంతో ఆయన ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డిని మర్యాద పూర్వకంగా కలవడంతో రాజికీయ ప్రాధాన్యత సంతరించుకుందని చెప్పవచ్చును.శింగనమల నియోజకవర్గంలోని రాజకీయాలపై వారు చర్చించారు. కలిసికట్టుగా పని చేసి వైసీపీ పార్టీ అభివృద్ధికి కృషి చేద్దామని ఆయన సాంబశివారెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల పరిధిలోని గురుగుంట్ల గ్రామానికి చెందిన చింతాకు లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.ఈ విషయం తెలుసుకున్న నాగులగుడ్డం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు దాసరి వెంకటరమణ గురుగుంట్ల గ్రామానికి వెళ్లి లక్ష్మమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చేతనైనంత సహాయం చేయడం దేవుడిచ్చిన వరంలా భావాస్తున్నట్లు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా పేదలకు అండగా ఉంటానని తెలియజేశారు.

## అగ్నికి ఆహుతైన బిటి రకం పత్తి పంట, డ్రిప్పు, పీవీసి పైపులు

**- 1.50 లక్షల నష్టం - ప్రభుత్వమే ఆదుకోవాలి రైతు వెంకటేశప్ప**



మడకశిర, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని చందకచర్ల పంచాయతీ మరువ పల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ అనే రైతు సాగు చేసిన బిటి రకం పత్తి పంట పొలానికి మంగళవారం గుర్తు తెలియని దుండగులు అగ్గి రాజేయ్యడంతో రైతు మూడు ఎకరాలలో సాగు చేసిన క్రాస్ పత్తి పంట తో పాటు దాదాపు ఒక ఎకరం లో ఉన్న డ్రిప్పు పైపులు, పీవీసి పైపులు కాలి బూడిద అయ్యాయని రైతు వెంకటేషప్ప ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అగ్ని ప్రమాదం ధ్వారా 1.50 లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వమే తనను ఆదుకోవాలని రైతు వెంకటేశప్ప కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

## జామియా మసీదును సందర్శించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణం లోని ఇటీవలే ముస్లిం సోదరులు నూతనంగా ప్రారంభించిన జామియా మసీద్ ను మంగళవారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సందర్శించారు. తొలు తగా ఆయనకు ముస్లిం మత పెద్దలు శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన ముస్లిం సోదరులతో కలిసి జామియా మసీదులో ప్రార్థనలు నిర్వహించి,అనంతరం ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు భక్తార్ సాబ్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ముస్తఫా, మహబూబ్ బాషా, సక్లైన్, మాజీ కౌన్సిలర్, ఫయాజ్, తెదేపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి వచ్చాకే పంచాయతీలకు నిధులు, సర్పంచులకు గౌరవం..

**- మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**- రాజీవ్ కాలనీ పంచాయతీలో మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమం**





అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : గత ఐదేళ్లలో జగన్ రెడ్డి పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఆయన రాజీవ్ కాలనీ పంచాయతీలోని ప్రియాంక నగర్, ముత్యాలమ్మ కాలనీ, నేతాజీ నగర్, మహదేవ నగర్ లలో పర్యటించారు. ఉదయం నుంచి స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ప్రధానంగా విద్యుత్ సమస్యలు, డ్రైనేజీ, ఇళ్ల పట్టాల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. విద్యుత్ స్తంభాలు వంగిపోవడం, ట్రాన్స్ఫార్మర్లు ఇళ్ల వద్దనే ఉన్నాయ్నారు. ఇలాంటి అనేక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే వీటికి పరిష్కారం చూపించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రాజీవ్ కాలనీ పంచాయతీలో చాలామంది ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకుంటే, గత వైసిపి ప్రభుత్వంలో ఒక ఇల్లు కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కనీసం డ్రైనేజీ వ్యవస్థను కూడా పట్టించుకోలేదని విమర్శలు చేశారు. రాష్ట్రంలో పంచాయతీలకు ఎక్కడ నిధులు ఇవ్వక అన్ని చోట్ల ఇదే పరిస్థితి నెలకొందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో 1450 కోట్ల రూపాయలు నిధులు పంచాయతీలకు ఇచ్చామన్నారు. దీనివల్ల పంచాయతీల్లో అభివృద్ధి కనిపిస్తోందని, సర్పంచిలకు గౌరవం వచ్చిందని అన్నారు. రాజీవ్ కాలనీలో ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన ప్రతి ఒక్క సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ హరి, లింగమయ్య స్వామి, చౌడయ్య, శోభ, ధనమూర్తి, రామిజాభి, దాదాపీర్, సాధిక్ వలి, బిజెపి నాయకుడు వెంకటేష్,పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పోతల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, పి ఎల్ ఎన్ మూర్తి, మహిళా నాయకురాలు చరిత, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, రాయలసీమ బలిజ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి బోయ సాధికార సమితి రాష్ట్ర నాయకుడు మనిరవి, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణం, మాజీ కార్పొరేటర్ పావురాల శేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు వన్నూరప్ప, గోపాల్ గౌడ్, వేలూరు మారుతి నాయుడు, ఈడిగ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# సర్వజన ఆస్పత్రి వద్ద అన్న సంతర్పణ..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి అన్నదానం చేశారు. ట్రస్ట్ సభ్యులు హరికృష్ణ ప్రసాద్ వారి సతీమణి వాణికుమారి వారి కుమారుడు ప్రణవ్ సాయి కృష్ణ పుట్టినరోజు అలాగే ట్రస్ట్ సభ్యులు చింతపంటి జనార్ధన్ రెడ్డి వారి సతీమణి చింతపంటి సునీత వారి కుమార్తె చింతపంటి సాయి వర్షిని పుట్టినరోజు సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమము ఏర్పాటు చేసామన్నారు. ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి మాట్లాడుతూ ఈ మాఘ మాసంలో చేతనైనంత వరకు పేదలకు ఏదో ఒక రూపంలో సహాయం చేస్తే మెండుగా పుణ్యం వస్తుందన్నారు. సంపాదించిన సంపదలో కొంత ధనం అవసరంలో ఉన్న వారికి వినియోగించడం గొప్ప విషయం. ఇవాళ దాదాపు 150 మందికి అన్నదానం చేయడము ఎంతో సంతోషంగా ఉంది. ఆసుపత్రి వద్ద సుదూర ప్రాంతాల నుంచి




వచ్చినటువంటి వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లల ఆకలి తీర్చటానికి ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డి. తేజస్ రెడ్డి సుబ్రహ్మణ్యాం, నబి రసూల్, ఓబుళపతి, కిష్టప్ప, మణిదీప్ పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసిన డిప్యూటీ డీఈఓ

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం మోడల్ స్కూల్ (ఆదర్శ పాఠశాల)లోని ఉపాధ్యాయులపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో డిప్యూటీ డిఈఓ శ్రీదేవి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో పాటు సిబ్బంది ని విచారించారు. మధ్యాహ్న భోజనం రుచి చూసి , వడ్డిస్తున్న తీరు మార్చుకోవాలని సూచించారు. అలాగే ఎన్ఎంఎంఎస్ కోచింగ్ కోసం రూ.1,500 నుండి రూ.3,000ల వరకు ఫీజులు వసూలు చేశారా అంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే హాస్టల్ తనిఖీ చేసి, వార్డెన్ మరియు ఆయాలను విడివిడిగా విచారించారు. ఈ నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఆమె తెలిపారు. డిప్యూటీ డీఈఓ విచారణకు వచ్చిందని తెలుసుకున్న ఎస్ ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ ఎస్ఎఫ్ఐ నాయకులు లోకేష్, వలి ,అశోక్ , గణేష్ ,గౌతమ్ తదితరులతో కలిసి వెళ్లి మోడల్ స్కూల్ లో జరుగుతున్న అక్రమాల ఆరోపణలపై క్షుణ్ణంగా విచారించి నివేదిక పంపాలని వినతిపత్రం అందజేశారు. అలాగే పాఠశాలలో జరుగుతున్న సంఘటనల పై నిజానిజాలు బహిర్గతం చేయాలని మరియు ఆరోపణలు ఎదుర్కొంటున్న కాంట్రాక్టు ఉపాధ్యాయుడిని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థి సంఘాల తో కలిసి స్థానిక మోడల్ స్కూలు ముందు దశల వారిగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ2 వెంకటరమేష్ పాల్గొన్నారు.





### ఉద్యోగులకు ఇచ్చిన హామీల అమలుకు

# బడ్జెట్‌లో నిధులు కేటాయించండి

### – ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్ రెడ్డి

నంబుల పూలకుంట, మేజర్ న్యూస్: ఈ నెలలో ప్రవేశ పెట్ట బోవు రాష్ట్ర బడ్జెట్ లో కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎన్నికల సమయంలో ప్రకటిం చిన హామీల అమలుకు సంబంధించిన నిధులు బడ్జెట్లో కేటాయించాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపా ధ్యాయుల సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 12వ వేతన సవరణ కమిటీ ని నియమించి మంచి ఫిట్మెంటుతో పిఆర్సి ఇస్తామని, సకాలంలో డిఏలు ఇస్తామని, వేల కోట్ల బకాయిలు విడతల వారీగా చెల్లింపులు చేస్తామని ప్రకటించి మేనిఫెస్టో లో సైతం చేర్చారని తెలిపారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరి ఏడు మాసాలు గడుస్తూ ఉంది హామీ ల అమలు కోసం ఉద్యోగ ఉపాధ్యాయులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగి జీతం తప్ప అవసరాలకు దాచుకున్న సొమ్ములు లోన్లు పెట్టినా సంవత్సరాల తరబడి అందని పరిస్థితి ఉన్నదని వాపోయారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 12వ వేతన సవరణ కమిటీని నియమించి ఉద్యోగి ఆకాంక్షలకు అనుగుణంగా మంచి ఫిట్మెంట్ తో పిఆర్సి ప్రకటించాలని, ఇప్పటికే ఒకటిన్నర సంవత్సరం పి ఆర్ సి ఆలస్యమవుతున్న దరిమిలా వెంటనే 30 శాతం మధ్యంతర మృతి ప్రకటించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎపిజిఎల్ఐ పిఎఫ్ సరెండర్ లీవ్ బకాయిలు సుమారు 20 వేల కోట్లు ఉన్నాయని తక్షణం షెడ్యూల్ను ప్రకటించి విడతలవారీగా బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములని వారి బాగోగులు చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, తక్షణం ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలుకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గౌరవాధ్యక్షులు రామాంజనేయులు యాదవ్ మాట్లాడు తూ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని, పాఠశాలల పున ర్విభజన ప్రక్రియలోని అసంబద్ధాలను తొలగించాలని, ఉన్నత పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమాన్ని సమాంతరంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో సంఘ పక్షాన కార్యాచరణ ప్రకటించి ఉద్యమ దారి పెట్టాల్సిన పరిస్థితి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టి యు జిల్లా కౌన్సిలర్ రమణా నాయక్, మురళి, సందీప్ , రహీం, వెంకటరమణారెడ్డి, రమణయ్య, ముషీర్ అహ్మద్, సుదర్శన్, గోపాల్, వరలక్ష్మి, మంజు భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ "ప్రథమ మహాసభలు" జయప్రదం చేయండి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మీటర్ రీడర్స్ కు విద్యుత్ రంగంలోనే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ నందు ఫిబ్రవరి 20 తేదీన విజయవాడలో జరుగు విద్యుత్ మీటర్ రీడర్స్ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ మీటర్ రీడర్స్ ఎన్నో సంవత్సరాలుగా విద్యుత్ రంగంలో పనిచేస్తూ కాంట్రాక్టర్లతో దోపిడీకి గురవుతున్నారన్నారు.విద్యుత్ రంగంలో వచ్చిన స్మాట్ మీటర్స్ విధానంతో రీడర్స్ రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు,మీటర్ రీడర్స్ కు విద్యుత్ రంగంలోనే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు,మీటర్ రీడర్స్ సమస్యలపై దశలవారీగా ఆందోళన నిర్వహించడానికి ఫిబ్రవరి 20 న జరుగు మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,నగర అధ్యక్షులు చిరంజీవి,మీటర్ రీడర్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్,అనంతపురం జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం,ప్రధాన కార్యదర్శి రాము,నాయకులు శాన్వాస్, సలీం,భాష తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ శాఖల్లోని దోబీ ఉద్యోగాలు రజకులకే కేటాయించాలి

### – ఏపీ చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామాంజనేయులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ శాఖల్లోని దోబీ ఉద్యో గాలు రజకులకే కేటాయించాలని ఏపీ చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సమాఖ్య అనంతపురం జిల్లా స్థాయి సమావేశాన్ని మంగళవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సి.వి. హరికృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఏపీ చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామాంజనేయులు, ఏపీ రజక వృత్తిదారుల సమాఖ్యరాష్ట్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. లింగమయ్య, చేతివృత్తిదారుల సమాఖ్య నాయకులు, మత్స్యకారుల రాష్ట్ర నాయకులు నాగాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామాంజనేయులు మాట్లాడుతూ... రైల్వే డిపార్ట్మెంట్, ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్నటువంటి దోబీలకు కేటాయించకుండా కార్పొరేట్ సంస్థ కాంట్రాక్టకు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ధోబి ఉద్యోగాలను రజకులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలపై అందరూ సమైక్యంగా ఉంటూ ప్రభుత్వానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇతర రాష్ట్రాలలో ఎస్సీల్లో చేర్చడం జరిగిందన్నారు. చేతివృత్తిదారులను రాష్ట్రంలో ఎస్సీ జాబితాలో చేర్చాలన్న ప్రధాన డిమాండ్ ను రజకులు ముందుకు తీసుకపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రజకులు వృత్తి నైపుణ్యంతో ఈ సమాజాన్ని శుభ్రపరచడంలో రజకులే ప్రధాన పాత్ర పోషిస్తున్నారు అన్నారు. రిజర్వేషన్ తో నిమిత్తం లేకుండా రజక వృత్తిదారుల పిల్లలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఆరోగ్య సంరక్షణ చూపించాల్సిన బాధ్యత



ప్రభుత్వాలదే అని పేర్కొన్నారు. రజకులపై దాడులను ఖండిస్తు వారికి రక్షణ కల్పిస్తూ సామాజికంగా భద్రత చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 28 రంగాల్లో చేతివృత్తుదారులు ఉన్నారని సేవా కార్యక్రమాల్లో రజకులు ఉండగా, నాయి బ్రాహ్మణు లు, వాయిద్య కారులు, గొర్రె కాపర్లు, స్వర్ణకారులు ఇతర వృత్తి దారులు ఉన్నారన్నారు. రజకులకు కేటాయించిన భూములు, దోబీ ఘాట్ లు భూకబ్జాలకు గురి అవుతున్నాయి అన్నారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకొని రెవెన్యూ, గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమస్యల పట్ల చేతివృత్తిదారుల సమాఖ్య సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా నాయకులు నాగప్ప,నాగరాజు, నారాయణప్ప,భూషణ, వీరాంజి, జయరాం,ఓబుల్,రాయుడు, బికేస్ మాజీ ఉపసర్పంచ్ లలిత, చిన్నహుస్సేన్, అప్ప రంగయ్య పాపన్న, శ్రీరాములు సూరి ఆది నారాయణమూర్తి, పెద్దన్న పెద్ద బయన్న,నాగేంద్ర, ఆదినారాయణ, ముత్యాలు, సంజీవులు, ఓన్నూరప్ప,గొర్ల మేకల పెంపకదారులు సంఘం రాష్ట్ర కార్యదర్శి పోతులయ్య, గీత పని వాళ్ళ సంఘం జిల్లా కార్యదర్శి రఘు తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు చెల్లించండి మహాప్రభు

### – 5 నెలల నుండి వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి : ఏఐటీయూసీ డిమాండ్

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ లో, మెడికల్ కళాశాలలో, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో పనిచేసే శానిటేషన్ కార్మికులకు జీతాలు చెల్లించడంలో అలసత్వం వహిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకున్నందుకు జిల్లా కలెక్టర్ గారు ఎమ్మెల్యే గారు దృష్టికి ఎన్నిసార్లు సమస్యలు తీసుకుని వెళ్లిన ఎందుకు మా పైన దయ చూపడం లేదని కార్మికులందరూ ప్రభుత్వ సరోజన హాస్పిటల్ దగ్గర బోరున విలపించడం జరిగింది. అనంతరం రేపటిలోగా మా ఐదు నెలలు వేతనాలు ఇవ్వకుంటే 13వ తేదీ నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హాస్పిటల్స్ సూపర్డెంట్ గారికి ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు %శూ×ఖజ% నగర ప్రధాన కార్యదర్శి వికే కృష్ణుడు, మెడికల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు మెడికల్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి చిరంజీవి,వై వెంకటేశు తదితరులు మాట్లాడుతూ కార్మికుల శ్రమను దోచుకుంటూ, ఐదు నెలల వేతనాలు పెండింగ్ పెట్టి, ప్రతిరోజు అధికారుల చుట్టూ తిరిగి మా కార్మికులు పనిచేశారు వేతనాలు ఇవ్వండని కాంట్రాక్టర్ ని అడుగుతుంటే ఈరోజు వేస్తాం రేపు వేస్తామని పబ్బం గడుపుతూ కాలయాపన చేస్తున్నారు. అనేకసార్లు గ్రీవెన్స్ లో కలెక్టర్ వినోద్ కుమార్ గారికి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. చాలాసార్లు ప్రభుత్వ హాస్పిటల్ కు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు కలెక్టర్ దృష్టికి మా సమస్యను తీసుకొని వెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే దృష్టికి ఐదుసార్లు మా సమస్యను తీసుకొని వెళ్ళాం రెండు రోజుల్లో మీ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఇప్పటివరకు మా గురించి ఎవరు పట్టించుకున్న వారు లేరు అని ఉదయం నుండి బోరుణ విలపిస్తూ మా కడుపులు కాలయ్, మేము హాస్పిటల్ కి వచ్చి పని చేయాలన్నా



తినడానికి తిండి ఉంటేనే మేం పని చేయగలం. తినడానికి తిండి లేక ఏ విధంగా మేము పని చేయమంటారు. ఐదు నెలల వేతనాలు ఇవ్వకపోతే ఇంటి బాడిగా ఎలా కట్టాలి...? ఆరోగ్య పరిస్థితులు వస్తే ఈఎస్ఐ కార్డులు మాకు లేవు...?? ఇంటి దగ్గర నుండి హాస్పిటల్ దగ్గరకు పనికి రావాలన్న ఆటో చార్జికి డబ్బులు లేవు...?? సాక్షాత్తు జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకొని వెళ్ళిన ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకొని వెళ్ళినా మా సమస్య పట్టించుకోకపోతే మేము ఎవరికి చెప్పుకోవాలి...?? మా జీవితాలు రోడ్డున పడ్డాయి.. ఇప్పటికైనా కలెక్టర్ గారు ఎమ్మెల్యే గారు హాస్పటల్ సూపరిడెంట్ గారు దయవుంచి మా ఐదు నెలల వేతనాలు ఇప్పించండి... అదేవిధంగా గత మూడు సంవత్సరాల నుంచి చెల్లించడం లేదు. తక్షణమే ఈఎస్ఐ ఈపీఎఫ్ను చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.. ప్రతిరోజు రోగులకి సేవలైతే చేస్తున్నాం... మా ఇబ్బందులు మా సమస్యలు పట్టించుకోవడం లేదు... తక్షణమే సంబంధిత అధికారులు పెండింగ్లో ఉన్న వేతనాలు ఇప్పించాలి.. లేనిపక్షంలో 12వ తేదీ నుండి నిరవధిక సమ్మె కి వెళ్తామని తెలియజేస్తున్నాం... ఈ కార్యక్రమంలో మెడికల్ యూనియన్ నాయకులు భార్గవి, అంజలి,వన్నూరు సాబ్,జయప్ప, అబుదాబి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## మహా న్యూస్ డైరీలను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే ఈరన్న

మడకశిర, మేజర్ న్యూస్: పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే ఈరన్న పార్టీ కార్యాలయంలో మహా న్యూస్ రిపోర్టర్ డాక్టర్ ఆంజనేయులు మాజీ ఎమ్మెల్యే ఈరన్న చేతుల మీదుగా డైరీలను ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఈరన్న మాజీ ఎంపీపీ ఆదినారాయణ..మహా న్యూస్ 15వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి , మీడియా మిత్రులకు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు



## వివాహిత ఆత్మహత్య



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎస్. బ్రాహ్మణపల్లికి చెందిన కళ్యాణి (30) జీవితంపై విరక్తి చెంది సోమవారం రాత్రి బావిలో దూకి ఆత్మహ త్యకు పాల్పడింది. పోలీసులు, గ్రామస్తుల కథనం మేరకు వివ రాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని ఎస్ బ్రాహ్మణపల్లి చెందిన మల్లికార్జున, కళ్యాణి దంపతులు వ్యవసాయ ఆధా రంగా జీవనం సాగించే వారు. కళ్యాణి గత కొద్ది సంవత్సరాలుగా మూర్చ వ్యాధితో బాధపడుతుండదని, వీరి పెద్ద కుమారుడు కొన్ని సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధి గురి అయ్యి చికిత్స పొందు తున్నాడని, వీరి చికిత్సల కోసం వేలాది రూపాయలు వ్యయం చేసిన ఫలితం లేక పోవడం, మూర్చ వ్యాధి తగ్గకపోవడం, కుమారుడు వ్యాధి గ్రస్తుడు కావడంతో తీవ్ర మనస్తాపానికి గురి అయిన కళ్యాణి సోమవారం రాత్రి బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. సోమవారం సాయంకాలం నుండి కళ్యాణి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వాకాపు చేశారన్నారు. మంగళవారం తెల్లవారు జామున బావిలో శవమై తేలిన కళ్యాణి నీ గుర్తించడం జరిగిందన్నారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శివ రాముడు తెలి పారు.

## యువకుడు ఆత్మహత్యాయత్నం



అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : నగరంలోని వినాయక నగర్ కు చెందిన హరీష్ అనే యువకుడు అప్పుల వారి బాధ తాళలేక ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. నగరానికి చెందిన యువకుడు తన వ్యాపార నిమిత్తం వడ్డీ వ్యాపారులు వద్ద అప్పు చేశాడు. అయితే వడ్డీ అప్పు తీర్చలేక వారి వేధింపులతో తీవ్ర మనస్థాపం చెందినా అతను ఇంట్లో ఎవరూ లేని సమయంలో వరేసుకుని ఆత్మహత్య యతనానికి పాల్పడ్డాడు. దీంతో గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## యువకుడు ఆత్మహత్య



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బొంతల పల్లి గ్రామానికి చెందిన గంగాద్రి (29) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే..శాంతమ్మ, అంజనప్ప లకు చిన్న కుమారుడు గంగాద్రికి కర్ణాటక రాష్ట్రం శివపురానికి చెందిన రక్షిత తో వివాహం చేశారు. రెండు సంవత్సరాల క్రితం రక్షిత తన పుట్టింటికి వెళ్లి తిరిగి కాపురానికి రాక పోవడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి శాంతమ్మ ఫిర్యాదు మేరకు ఎఎస్ఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆటో - పలువురికి గాయాలు




అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : నగరంలోని గుత్తి రోడ్డులో ఉన్న శ్రీ సెవెన్ ఫంక్షన్ హాల్ సమీపంలో ద్విచక్ర వాహనాన్ని ఆటో ఢీకొన్న సంఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బిజెపి కాలనీకి చెందిన ఈలవేణి, లక్ష్మీదేవి, హర్షవర్ధన్ లకు తీవ్ర గాయాలయ్యాయి. వీరితో పాటు హేమంత్ కుమార్ మాధవి లకు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. అనంతపురం నగరం నుంచి బిజెపి కొట్టాలకు ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా ఎదురుగా వచ్చిన ఆటో వేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. తీవ్రంగా గాయపడిన వారిని హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. వారిలో ఈలవేణి, లక్ష్మీదేవి, హర్షవర్ధన్ ల పరిస్థితి అత్యంత విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న గుర్తు తెలియని వాహనం - దంపతులకు తీవ్ర గాయాలు




అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ : నగర శివారులోని రామినేపల్లి వద్ద జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో దంపతులకు తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. బుక్కరాయసముద్రం కు చెందిన దంపతులు నరసింహులు, లక్ష్మీ నరసమ్మ హిందూపురం నుంచి తిరిగి బుక్కరాయసముద్రం కు వెళ్లేందుకు ద్విచక్ర వాహనంలో వస్తుండగా వేగంగా వచ్చిన కారు వెనుక వైపు నుంచి ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. తీవ్రంగా గాయపడిన వారిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా పద్మశ్రీ ఘంటసాల 51వ వర్ధంతి

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలోని ఇందిరాపార్క్ లో ఉన్న పద్మశ్రీ ఘంటసాల కళామందిర్ నందు ఘంటసాల 51 వ వర్ధంతి నీ కళాకారులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్పర్సన్ డి ఈ రమేష్ కుమార్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఆహ్లాకరంగా ఇంద్ర పార్క్ ను తీర్చిదిద్దడం జరుగుతుందని ఇక్కడికి వచ్చే వారు మంచి సంగీతాన్ని వినే విధంగా ఘంటసాల కళామందిర్ ను తీర్చిదిద్దడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఘంటసాల కళామందిర్ అభివృద్ధికై తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఘంటసాల పాడినటువంటి పాటలు పద్యాలు భగవద్గీత ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని ఆయన మరణించి 50 సంవత్సరాలు దాటినప్పటికీ ప్రజల గుండెల్లో ఘంటసాల పాటల రూపంలో చిరస్థాయిగా ఉన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల కమిటీ గౌరవ అధ్యక్షులు నంబూరి శంకర్, ప్రధాన కార్యదర్శి లోకేష్, ఎంఈఓ గంగప్ప, ఎంఎ ఆంజనేయులు, అంజప్ప, చలపతి, రామ్మూర్తి, శాసనకోట శ్రీనివాసులు, నాగభూషణం, శోభ, రమా సుజల, నారాయణ, జిల్లా వినియోగ దారుల ఫోరం అధ్యక్షులు క్రిష్టప్ప, సి జె మనోహర్, ఎం నాగరాజు, డ్రామా మాస్టర్ నారాయణప్ప, కౌన్సిలర్లు, సతీష్, గిరి, ఇర్షాద్ తదితర కళాకారులు అభిమానులు పాల్గొన్నారు.



## నేడు శ్రీ పేట వేంకటరమణస్వామి బ్రహ్మరథోత్సవ వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణం నడి బొడ్డున వెలసిన శ్రీ పేట వేంకట రమణ స్వామీ దేవాలయం లో శ్రీవారి కళ్యాణోత్సవము మంగళవారం సాయంత్రం కునుల విందుగా జరిగింది. అదే విధంగా బుధవారం మ.2 గంటలకు శ్రీ పేట వెంకట రమణ స్వామీ బ్రహ్మరథోత్సవము నిర్వహిస్తున్నట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి నరసింహామూర్తి పేర్కొన్నారు. శ్రీ స్వామివారి బ్రహ్మరథోత్సవ కార్యక్రమములు అత్యంత వైభవముగా జరుగునని శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవ కార్యక్రమములో భక్తాదులు విరివిగా పాల్గొని స్వామి కృపకు పాత్రులు కాగలరని బ్రహ్మోత్సవ కార్యక్రమములను తిలకించి తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఈఓ కోరారు.

## పలు వార్డుల్లో పర్యటించిన మున్సిపల్ చైర్మన్, డిఇ



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పురపాలక సంఘం పరిధిలో 5వ వార్డు నందు ఆబాద్ పేట ఏరియాలో వార్డు పర్యటనలో భాగంగా కాలువలు, స్ట్రీట్ లైటింగ్, నీటి సమస్యల గురించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని, వారి సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని మునిసిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఇర్షాద్ అహమ్మద్, మునిసిపల్ డి.ఈ.ఈ. వాణీ, ఏ.ఈ. లు జనార్ధన్, ధీరజ్, సచివాలయం సిబ్బంది , టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఏపీయూడబ్ల్యూజే జిల్లా విస్తృతస్థాయి సదస్సు విజయవంతం చేద్దాం

### - ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పుల్లయ్య

హిందూపురం మేజర్ న్యూస్:- ఈనెల 13న ధర్మవరంలో జరగబోయే ఏపీయూడబ్ల్యూజే జిల్లా విస్తృతస్థాయి సదస్సు ను విజయవంతం చేయాలని ఏపీయూడబ్ల్యూజే శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు పుల్లయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలోని హిందూపురం ప్రెస్ క్లబ్ లో మంగళవారం శ్రీ సత్య సాయి జిల్లా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు పుల్లయ్య,ధర్మవరం డివిజన్ ప్రధాన కార్యదర్శి అజయ్ చౌదరి, కమిటీ సభ్యులు నెట్టెం మల్లికార్జున విచ్చేసి జర్నలిస్టులకు, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులకు ఆహ్వాన పత్రికలు అందజేసి, ప్రతి ఒక్కరు ఈనెల 13 న ధర్మవరంలో జరిగే ఏపీయూడబ్ల్యూజే జిల్లాస్థాయి విస్తృత సభకు హిందూపురం ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రతి ఒక్కరు హాజరుకావాలని ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్క జర్నలిస్టు కలిసి కట్టుగా రావాలని, సీనియర్ పాత్రికేయులు కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, గౌరవ అధ్యక్షులు జే.ప్రకాష్, గౌరవ సలహాదారులు నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే హిందూపురం నియోజకవర్గ అధ్యక్షులు నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి రాజగోపాల్, కోశాధికారి జగదీష్, కార్యనిర్వాహణ కార్యదర్శి ప్రదీప్,సహాయ కార్యదర్శి గిరీష్, కమిటీ సభ్యులు శ్రీకాంత్, సీనియర్ జర్నలిస్టులు అంజన మూర్తి, చెన్నకేశవరెడ్డి, గోపాల్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఏపీఎస్ఆర్టీసీ హిందూపురం డిపోలో రక్తదాన శిబిరం

హిందూపురం మేజర్ న్యూస్:- స్థానిక పట్టణంలోని ఏపీఎస్ ఆర్టీసీ హిందూపురం డిపోలో మంగళవారం రోడ్డు భద్రత మాసోత్సవాల లో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఆర్టీసీ డిపో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అపర్ణ ఆధ్వర్యంలో డిపో ఇంచార్జ్ మేనేజర్ ఇనాయతుల్లా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రజలు దిన నిత్య జీవన శైలిలో ఉపాధి నిమిత్తం అనేక పనులు కోసం రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు ప్రమాదవశాత్తు గాయపడి అధిక రక్తస్రావం జరిగింది మరణించి ప్రమాదాలు చాలా ఉన్నాయి. అయితే అలాంటి వారికి రక్తం ఎంతో అవసరం ఉంటుందని అందువలన ,ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలని పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా 27 మంది ఉద్యోగులు రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్యారేజ్ ఎం.ఎఫ్ నిశాంత్, ట్రాఫిక్ ఇంచార్జ్ నాయక్ డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.





## నేడు కొండమీద రాయుని రథోత్సవం

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :మండల కేంద్రంలో సుప్రసిద్ధమైన కొండమీద రాయుని రథోత్సవ నేడు ఘనంగా జరగనుంది. ఈ రథోత్సవ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు తమ కోరికలు తీర్చే కొంగుబంగారం కొండమీద రాయుడు స్వామి రథోత్సవ వేడుకల్లో పాల్గొననున్నారు . కొండమీద రాయునికి శ్రీదేవి భూదేవితో కళ్యాణోత్సవం కమనీయంగా సాగనుంది. సూర్యప్రభ వాహనంపై వేద పండితులు మంత్రాలతో,మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో ఊరేగింపుగా రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొననున్నారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో బాలింత మృతి

### - సరైన వైద్యం అందించలేదని బంధువుల తీవ్ర ఆందోళన





అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న అత్యవసర వైద్య విభాగంలో చికిత్స పొందుతూ బాలింత తిప్పమ్మ (32) మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఆమె ఈనెల 10వ తేదీన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని దైనిక్ విభాగంలో చికిత్స నిమిత్తం చేరింది. దీంతో ఆమెకు మంగళవారం ఉదయం కుమార్తె జన్మించింది. ఆమె పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్య సేవల కోసం ఆమెను అత్యవసర వైద్య విభాగానికి మంగళవారం మధ్యాహ్నం చేర్చారు. అయితే ఆమె చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆమెకు ఇది మూడవ ప్రసవం కాగా, ఆమె గర్భసంచికి ఏర్పడిన ఇబ్బంది కారణంగా ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించిందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.

### సరైన వైద్యం అందకనే మృతి చెందింది

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగంలో సరైన వైద్యాన్ని అందించకపోవడంతోనే తన భార్య మృతి చెందిందని బాధితుడు హనుమంతు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశాడు. తమది బ్రహ్మసముద్రం మండలంలోని భైరవ సముద్రం గ్రామమని తన భార్యను సోమవారం ప్రసవం కోసం ఆసుపత్రిలో చేర్చానని తెలిపారు. మంగళవారం ఉదయం సిజేరియన్ చేసి ఆడబిడ్డ జన్మించిందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయన్నారు. సరైన వైద్యం అందించకపోవడంతోనే తన భార్య మృతి చెందినట్లు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశాడు. ప్రస్తుతం తనకు ఒక కుమారుడు, ప్రస్తుతం జన్మించిన కుమార్తెతో పాటు మరో కుమార్తె ఉందని వారి పోషణ ఎలా సాగుతుందని తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశాడు. ఈ విషయంపై తనకు న్యాయం చేయాలని కన్నీటి పర్యంతమయ్యాడు. తనకు న్యాయం చేయండి అని అడిగితే మృతదేహాన్ని ఇంటికి పంపుతున్నారని తెలిపాడు.

## వేసవిలో తాగునీటి ఎద్దడిని నివారించండి

పామిడి, మేజర్ న్యూస్ మండలంలో రానున్న వేసవికాలంలో ప్రజలకు తాగునీటిఎద్దడి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈఓ రామచంద్రారెడ్డి పేర్కొ న్నారు. మంగళవారం ఆకస్మికంగా ఆయన మండలంలో పర్యటించారు. ముందుగా కొండాపురం



సీపీడబ్ల్యూఎస్ స్కీంవాటర్ పంపు హౌస్ను పరిశీలించారు. అనం తరం వంకరాజు కాలువలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంను తనిఖీ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో పలురి కార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ తేజోత్స్న, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ తిరుపాల్నాయక్, పంచాయతీ కార్యద ర్శులు తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో.. తీరిన విద్యార్థినుల దాహార్తి

### - ఎస్సీ ప్రీమెట్రిక్ హాస్టల్లో ఆర్.ఓ ప్లాంట్కు మరమ్మతులు - గతంలో ఎమ్మెల్యే దృష్టికి తాగునీటి సమస్య

### - సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించిన ఎమ్మెల్యే - ఎమ్మెల్యే దగ్గుపాటికి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థినులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** గత సంవత్సర కాలంగా తాగునీటి సమస్యతో విద్యార్థినులు పడుతున్న ఇబ్బందికి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరిష్కారం చూపించారు. నగరంలోని గిల్డాఫ్ సర్వీస్ పక్కనున్న ఎస్సీ ప్రీమెట్రిక్ బాలికల వసతిగృహంలో ఏడాది నుంచి ఆర్.ఓ ప్లాంట్ మరమ్మతులకు రావడంతో విద్యార్థినులకు నీటి కష్టాలు మొదలయ్యాయి. దీనిపై వారు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా.. అధికారులు పట్టించుకోలేదు. నిధుల లేమితో మరమ్మతులు చేయలేకపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చాక.. వసతి గృహాల్లో మరమ్మతు పనులు చేపట్టింది. ఈ పనులు వాటిని ప్రారంభించేందుకు గత నెలలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వసతి గృహానికి వెళ్లారు. ఈ సమయంలో విద్యార్థినిలు తాగునీటి కష్టాల గురించి ఎమ్మెల్యే దృష్టి తీసుకొచ్చారు. ఆర్ఓ ప్లాంట్ చెడిపోయిందని తాగేందుకు కొళాయి నీరు వాడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ఆర్.ఓ ప్లాంట్ మరమ్మతులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు సొంత నిధులు రూ.40 వేలతో వసతిగృహంలోని తాగునీటి ఆర్వో ప్లాంట్ మరమ్మతులు చేయించారు. దీంతో విద్యార్థినుల తాగునీటి కష్టాలు తీరాయి. ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో ఈ సమస్య తీరిందంటూ విద్యార్థినిలు, వసతి గృహంలోని వార్డెన్లు కృతజ్ఞతలు తెలిపారు.

## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కూడేరు సర్పంచ్

కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కందుల కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ ఆదేశాల మేరకు ఎంపీడీవో కార్యాలయం ఆవరణం నందు ఆర్ కె ఎస్ గోడన్ వద్ద కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ లలితమ్మ, తెదేపా నాయకులు ఆధ్వర్యంలో మంగళవారం రోజున కందులను కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏవో విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పండించిన కందులను క్వింటా ధర రూ.7,550లతో కొనుగోలు చేస్తుందన్నారు. ఎకరాకు నాలుగు క్వింటాళ్ల ప్రకారం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని, రైతులు ఎన్ని ఎకరాల్లో కంది పంట సాగుచేసిన కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. అలాగే మండల రైతులు తమతమ రైతుసేవా కేంద్రాల్లో తమ ఆధార్, మొబైల్ నెంబర్ మరియు పట్టాదారు పాస్ పుస్తకము తీసుకెళ్ళి 11అంకెల (యూనిక్ కోడ్) విశిష్ట గుర్తింపు



రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రాబోయే రోజుల్లో ఈ విశిష్ట గుర్తింపు ఉన్న రైతులకే పీఎం కిసాన్, పంట నష్ట పరిహారం, ఇన్స్యూరెన్స్, అన్నదాత సుఖీభవ మొదలగు వ్యవసాయ పథకాల మంజూరు అవుతాయి. కావున ఆయా గ్రామాల్లో రైతులు రైతు పాస పుస్తకాలకు విశిష్ట గుర్తింపు (యూనిక్ కోడ్) రిజిస్ట్రేషన్ ను తప్పని సరిగా చేయించుకొన వలెనని ఎంఏఓ తెలియజేశారు. మండల టిడిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి ఎకరాకు అదనంగా నాలుగు క్వింటాళ్లు గా కొనుగోలు సామర్థ్యం పెంపుతో క్వింటా 7550 రూపాయలుగా నిర్ణయించింది. అని ఈ అవకాశాన్ని రైతులం దరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లలితమ్మ, టిడిపి నాయకులు జయప్రకాష్ గౌడ్, బొమ్మ య్య, నారాయణస్వామి, గొల్ల వెంకటేష్ యాదవ్, ఎద్దుల సుధాకర్ నాయుడు, చిన్న ఈశ్వరయ్య, అంకే బీమా, రాయమ్మల వెంకటేష్, మసూద్ వలి, ముట్టాల అకులప్ప, గండి రామాంజనేయులుతో పాటు ఏవో విజయ్ కుమార్, ఏఈఓ శైలజ, రైతు సేవా కేంద్ర సిబ్బంది రాజకుమార్, సాజియా, ఎంపీఈవో సరస్వతీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘర్షణపై విచారణ

పామిడి, మేజర్ న్యూస్స్. పట్టణంలోని నారాయణస్వామి (సంతమార్కెట్) వీధిలో ఇటీవల రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ ఘర్షణపై మంగళవారం సాయంత్రం గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాసులు విచారణ చేపట్టారు. ఘర్షణకు గల కారణాలుపై ఆరా తీశారు. దాడిలో ఎవరెవరి ప్రమేయం ఉందని అడిగి తెలుసుకున్నారు. ప్రజల శాంతికి విఘాతంకు పాల్పడితే ఎంతటివా రినైనా ఉపేక్షించేదిలేదన్నారు. శాంతి భద్రతలే ముఖ్యమన్నారు. ఈ విచారణలో ఆయన వెంట సీఐ యుగంధర్, పోలీసు సిబ్బంది ఉన్నారు.



## వైసీపీ దుష్ప్రచారాన్ని మానుకోవాలి

### - టీడీపీ పార్లమెంట్ కార్యదర్శి రాజేష్ నాయక్



పామిడి, మేజర్ న్యూస్ ఎన్డీయే ప్రభుత్వం 1/70 చట్టాన్ని రద్దు పరుస్తున్నట్లు వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని మానుకోవాలని టీడీపీ పార్లమెంట్ కార్యదర్శి రాజేష్ నాయక్ హెచ్చరించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గిరిజన అభివృద్ధి కేవలం టీడీపీ హయాంలోనే జరిగిందన్నారు. వైసీపీ పాలనలో గిరిజను లకు ఏమి చేశారో చెప్పాలన్నారు. 1/70 చట్టాన్ని తుంగలో తొక్కి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ చింతపల్లి, అనంతగిరి మండలాల్లో ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేసిం దని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ధర్నాలు, ర్యాలీలు, బంద్లకు అనుమతి ఇస్తుందని గుర్తు చేశారు. గిరిజనులకు విద్య, వైద్యం, రహదా రులు, మంచినీరు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ వారి అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తోందన్నారు.